నవతెలంగాణ
మెదక్
1
గురువారం | 20 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

వృద్ధురాలి పెన్షన్ డబ్బులు స్వాహా

నిందితులను శిక్షించి తగు న్యాయం చేయాలని వృద్ధురాలు డిమాండ్





నవతెలంగాణ-వెల్దుర్తి : ఓ వృద్ధురాలి ఫోటో మార్చి బ్యాంకులోని పెన్షన్ డబ్బులు స్వాహా చేసిన సంఘటన మాసాయిపేట మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో చోటుచేసుకుంది. గత రెండు రోజుల నుంచి పెన్షన్ డబ్బులు డ్రా చేసుకుందామని అదే గ్రామానికి చెందిన పెంటమ్మ అనే వృద్ధురాలు డ్రా ఫామ్ ఫిలప్ చేసి క్యాషియర్‌కి ఇవ్వగా నీ డబ్బులు డ్రా అయిపోయాయని ఆమెకు తెలపడంతో అవాక్కై సొమ్మసిల్లి పోయే పరిస్థితి ఏర్పడి, తనకు న్యాయం చేయాలి వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజువారిలాగే కెనరా బ్యాంకు వచ్చి డబ్బులు గురించి ఆరా తీయడం జరిగింది. తమ చేతిలో ఏమి లేదని బ్యాంకు సిబ్బంది తెలపడంతో బ్యాంకు ముందు బైఠాయించి తనకు న్యాయం జరిగే వరకు పోయేది లేదని మొండికేశారు. కెనరా బ్యాంకు మేనేజర్ వద్దకు వెళ్లి పెంటమ్మ ఆరా తీయగా అదే గ్రామానికి చెందిన బంగ్లా కాడి రాజవ్వ డబ్బులు డ్రా చేసుకున్నట్లు వెలుగులోనికి వచ్చింది. పెంటమ్మ ఫోటో తీసి రాజవ్వ ఫోటో పెట్టి డబ్బులు డ్రా చేసుకున్నట్లు వెలుగులోనికి వచ్చింది. దీనికి కారణం బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఆమె ఆరోపించారు. ఉన్నతాధికారులు బ్యాంక్ సిబ్బందిపై చర్యలు చేపట్టి తనకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నాగులపల్లిలో ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

గ్రామంలో సరిపడా నీరు రాక మహిళలకు నీటి కష్టాలు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని నాగులపల్లి గ్రామంలో త్రాగునీరు రాక మహిళలు ఖాళీ బిందెలు చేత పట్టుకొని రోడ్డుకెక్కారు. గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు సరిపడా రావడంలేదని, కొన్ని వీధులకు నీరు సరఫరా కాకపోవడంతో ఖాళీ బిందెలతో మహిళలు ఆగ్రహించి రోడ్డుకెక్కారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో నీటి సమస్య రోజురోజుకు ఎక్కువకానున్నది. దీంతో మండలంలోని అధికారులు త్రాగునీటి సమస్యను పట్టించుకొని, తమ ఇబ్బందులను తొలగించాలని, తమ కాలనీలకు త్రాగునీరు అందించాలని మహిళలు కోరారు. ఈ కార్యక్రమంలో సాకలి గంగమ్మ, చాకలి సిద్ధమ్మ, బండ సంధ్య, బండ కిష్టమ్మ, బండ నాగరాణి, కొమ్ము రేణుక, తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను డ్యూటీలోకి తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా సదాశివపేట ప్రాంతంలో ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ పరిశ్రమలో గత నాలుగేండ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులను అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గమని.. వారిని తక్షణమే కార్మికులను డ్యూటీలోకి తీసుకొని పర్మనెంట్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఆర్ఎఫ్ యాజమాన్యం కార్మికులను భయభ్రాంతులకు గురి చేసి వారిని డ్యూటీల నుండి తొలగించడం దుర్మార్గమన్నారు. పోలీసులను పెట్టి కార్మికుల పై దౌర్జన్యం చేయటాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు.గత నాలు గేండ్ల నుంచి కంపెనీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్మికులను ఎలా తొలగిస్తారని యజమాన్యాన్ని ప్రశ్నించారు. ఎంఆర్ఎఫ్ యజమాన్యం ఇష్టానుసారంగా ప్రవర్తించడం కార్మిక చట్టాలను నిర్లక్షణంగా ఉల్లంఘించడమే అన్నారు. తక్షణమే ప్రభుత్వం జిల్లా అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాల న్నారు. సమస్య గురించి కార్మికులు అడిగితే వారిని డ్యూటీ నుంచి తొలగించడం అంటే కార్మిక హక్కులను యజమాన్యం కాలరాస్తున్నదన్నారు. తక్షణమే కార్మికు లను డ్యూటీలోకి తీసుకొని కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా ఉండాలన్నారు. కార్మికులకు అండగా సీపీఐ(ఎం) ఉంటుందన్నారు. యాజమాన్యం ప్రభుత్వం నిర్బంధం ఎదుర్కొని ధైర్యంగా పోరాటం చేయాలన్నారు.

బైకును ఢీకొట్టిన టిప్పర్.. యువకుడు మృతి



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మల్కాపూర్ కూడలి వద్ద బైకును ఓ టిప్పర్ ఢీకొట్టింది. దాంతో యువకుడు అక్కడి కక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మారేపల్లి గ్రామానికి చెందిన గంజాయి ప్రకాష్(25) వ్యవసాయ కూలీ జీవనం కొనసాగిస్తుండేవాడు. బుధవారం మధ్యాహ్నం మల్కాపూర్ చౌరస్తా నుండి మల్కాపూర్ గ్రామానికి బైక్‌పై మరో వ్యక్తితో కలిసి వెళుతుండగా.. ఓ టిప్పర్ బలంగా ఢీకొట్టింది. దాంతో ప్రకాష్ టిప్పర్ టైర్ల కిం దపడి అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ పై వెనుక కూర్చున్న వ్యక్తికి తీవ్ర రక్తస్రావం జరిగి గాయాలపాలయ్యాడు. కొండాపూర్ ఎస్సై హరి శంకర్‌గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలంలో ఉన్న టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



నవతెలంగాణ-జోగిపేట

బీజేపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. ప్రభాకర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల ఉన్నత పాఠశాలలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డిలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు. ఈనెల 27న జరగబోయే పోలింగ్లో ఓటర్లందరూ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ జైస్వాల్ ప్రభాత్ కుమార్, నాయకులు మృత్యుంజయం తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి ఇద్దరు యువకుల మృతి





నవతెలంగాణ-జిన్నారం

చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటన జిన్నారం మండలం వావిలాల గ్రామంలో గల పీర్నాచెం 'వులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 18న సాయంత్రం చర్చి గాగిల్లాపూర్ కి చెందిన వల్లపు నరేష్(26), అతని స్నేహితుడు పల్లపోలు శంకర్(22) వావిలాల గ్రామంలో గల పీర్ల చెరువు వద్దకు వెళ్లి.. కల్లు తాగి అనంతరం ఈత కొట్టడానికి చెరువులో దిగారు. చెరువు లోతు ఎక్కువగా ఉండడంతో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయారు. అదే సమయంలో బర్లు మేపుతూ అటుగా వెళుతున్న వ్యక్తి చూసి కాపాడటానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. జంగంపేట్, వావిలాల గ్రామస్తులు ఈతగాళ్ల సాయంతో మృతదేహాలు వెలికితీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బాలిక హత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలి


కలెక్టర్‌ను కలసిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అసద్ ఖాన్



నవతెలంగాన-సంగారెడ్డి

జిల్లాలోని మునిపల్లి మండలములోని అనంతరం గ్రామంలో 10వ తరగతి చదువుతున్న బాలికను దారుణంగా బండ రాళ్ళతో కొట్టి చంపిన నిందితులను అరెస్టు చేయాలని, బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అసద్ ఖాన్ డిమాండ్ చేశారు. సంఘటన గురించి చర్చించేందుకు బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో అసద్‌ఖాన్ సమావేశమయ్యారు. బాలిక హత్య కేసులో ఎంతటి వారైనా, ఎవరిని ఉపేక్షించకుండ, ఘటనలో పాల్గొన్న వ్యక్తులందరిపై తక్షణ చర్య తీసుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్‌ను అసద్‌ఖాన్ కోరారు. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ పరంగా బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పించాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూఆ జిల్లా ఎస్పీతో చర్చిస్తానని, బాధ్యులందరిపై సత్వర చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారని అసత్‌ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అసద్ ఖాన్ ఖాద్రీ, మేరాజ్ ఖాన్, హష్మీ షత్తారీ ఖాద్రీలు పాల్గొన్నారు.

హుసేల్లిలో నిమ్జ్ రైతుల గ్రామసభ



నవతెలంగాణ-న్యాల్‌కల్

హుసేల్లి గ్రామపంచాయతీలో రెవెన్యూ నిమ్జ్ అధికారులు బుధవారం ఏర్పాటుచేసిన నిమ్జ్ రైతుల గ్రామసభ సాదాసీదాగా జరిగింది. నిమ్జ్ భూసేకరణకు జనరల్ అవార్డు కాన్సెట్ అవార్డు పాస్ చేసేందుకు నిమ్జ్ రైతులతో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. జనరల్ అవార్డ్ పొందిన అనంతరం మరింత మెరుగైన పరిహారం కోసం కోర్టుకు వెళ్లే అధికారం రైతులకు ఉందన్నారు. నిమ్జ్ భూములు కోల్పోతున్న రైతులకు చెట్లు, బోర్లకు నష్టపరిహారం ఎందుకు చెల్లించడం లేదని గ్రామసభలో రైతులు వెంకట్ రెడ్డి, సంగన్న, పలువురు అభిప్రాయం వ్యక్తపరిచారు. ఏడాది క్రితం నిమ్జ్‌కు భూములివ్వగా.. నేటికీ నష్టపరిహారం రాలేదని రైతులు వాపోయారు. గ్రామసభలో డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, నిమ్జ్ అధికారులు సిద్ధారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గాలయ్య స్వామి, సిబ్బంది నందు రెడ్డి, పురుషోత్తం, నిమ్జ్ భూ బాధితులున్నారు.

జిల్లాలోని చెరువులు, కుంటలను రిజర్వాయర్ల ద్వారా నింపాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట జిల్లాలోని చెరువులు కుంటలను జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు, రిజర్వాయర్ ద్వారా నింపి ప్రజలకు రైతాంగానికి త్రాగు సాగునీరు అందించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సీపీఎం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయం కార్మిక కర్షక భవనంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ జిల్లాలో ఎండలు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో చెరువులు కుంటలు ఎండిపోయాయని, దీనివలన పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఎండలు ఇంకా తీవ్రమైతే ప్రజలకు త్రాగునీరు అందించే పరిస్థితి కూడా ఉండదని, వెంటనే రిజర్వాయర్లను నింపి జిల్లాలో ఉన్న చెరువులు కుంటలు అన్నింటిని నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జిల్లా రైతాంగాన్ని మోసగిస్తున్నారు

జిల్లా అవసరాలు తీరిన తర్వాతనే ఇతర జిల్లాలకు తరలించాలని, కానీ ఈ జిల్లా రైతాంగం ప్రజల కోసం నిర్మించిన రిజర్వాయర్లు, ప్రాజెక్టుల నుంచి ఈ జిల్లా అవసరాలు తీర్చకుండానే ఇతర జిల్లాలకు కూడా తరలిస్తున్నారన్నారు. ఇది సిద్దిపేట జిల్లా రైతాంగాన్ని మోసం చేయడం తప్ప మరోటి కాదన్నారు. జిల్లా ప్రజలు ప్రాజెక్టుల కోసం తమ భూములు ఇచ్చి నిర్వాసితులుగా మారారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా జిల్లా అవసరాలు తీర్చకుండానే ఇతర జిల్లాలకు నీళ్లను తరలించడం ప్రజలను రైతాంగాన్ని మోసగించడమేనని విమర్శించారు. సిద్దిపేట జిల్లా సముద్ర తీర మట్టానికి 550 మీటర్ల ఎత్తులో ఉన్నదని ఈ ప్రాంత రైతుల శ్రేయస్సు కోసం దేవాదుల తపస్పల్లి రిజర్వాయర్, రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించే ఉద్దేశంతో నిర్మించిన ఈ రిజర్వాయర్లలో నీరు లేక వెలవెలబోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రిజర్వాయర్లను నీళ్లతో నింపి ప్రజలను, రైతాంగాన్ని కాపాడాలని, ఎండిపోతున్న పంటలను కాపాడాలన్నారు.

నీరు లేకపోతే పంటలు ఎండిపోతాయి

నీరు లేక పంటలు ఎండిపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని, ఇప్పటికే అనేక అప్పులు తెచ్చి పంట పెట్టుబడులు పెడితే కనీస మద్దతు ధరలు లేక పెట్టిన పెట్టుబడి కూడా రైతాంగానికి అందే పరిస్థితి లేదని చుక్కరాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పంటలు ఎండి పోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని అప్పుల ఊబిలో కూరుకపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాలో ఉన్న రైతన్న అందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టి పెల్లి సత్తిరెడ్డి, గోడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, అమ్ముల బాల నరసయ్య, సింగిరెడ్డి నవీన, అత్తిని శారద, తిప్పారపు శ్రీనివాస్, బద్దిపడగ కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న నీలం మధు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుజాతమహేందర్ రెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయాల్లో నిర్వహించే ఉత్సవాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ భక్తి భావం అలవ ర్చుకుంటే పోటీ ప్రపంచంలో పెరుగుతున్న ఒత్తిడిని జయిం చవచ్చన్నారు. వెంకటేశ్వర స్వామి కోరిన కోర్కెలు తీర్చే కోనేటి రాయుడని, ఆ బ్రహ్మాండ నాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు తలారి కృష్ణ,శంకర్, రాజ్ గోపాల్, ధర్మా రావు, బాలరాజు, ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

మాకొద్దు డంపింగ్ యార్డ్

అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన



నవతెలంగాణ-గుమ్మడిదల

'మాకొద్దు డంపింగ్ యార్డ్' అంటూ అర్ధనగ్న ప్రదర్శనతో నర్సాపూర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాసారోకో నిర్వహించారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలని వివిధ మహిళ సంఘాలు, రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ప్రాంతంలో వ్యవసాయ పంటలకు హాని కలిగించే డంపుయార్డ్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాగా నిరవధిక నిరసనలో భాగంగా గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. శాంతియుతంగా పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా సమాలోచన చేసి పచ్చని పల్లె వాతావరణాన్ని కలుషితం చేయకుండా డంపింగ్ యార్డ్‌ను తొలగించాలన్నారు.

కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి ఇచ్చిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశ విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండిచేయి చూపిందన్నారు. విద్యను మరింత కార్పొరేట్, ప్రయివేటు రంగానికి ధారాదత్తం చేయడానికి బడ్జెట్లో కేటాయింపు చేయ లేదని మండిపడ్డారు. విద్యావేత్తలు, మేధావులు గత అనేక ఏండ్ల నుంచి కోరుతున్నట్టు జీడీపీలో 6శాతం నిధుల కేటాయింపు కూడా లేదన్నారు. ఎన్ఈపీతో, ప్రభుత్వం విద్యను సరుకుగా మార్చడానికి తన చర్యలతో వేగవంతం చేస్తోందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఇచ్చిన హామీలైన జిల్లాకో నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటులేదన్నారు. రాష్ట్రాల హక్కులు లాక్కుని తన విద్య కేంద్రీకరణ కోసం, కార్పోరేటీకరణ కోసం పూనుకుంటున్నదన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.రాజేష్, జిల్లా సహాయ కార్య దర్శి, వాణి, జిల్లా కమిటీ సభ్యులు , విష్ణువర్దన్, నాయకులు మల్లేశం, దుర్గ ప్రసాద్, రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

రానున్న వేసవికాలంలో జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచా యతీలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని మరమ్మత్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ పంచాయతీరాజ్ రెవెన్యూ నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతంలో అద్దె బోర్లు తీసుకొని ట్యాంకర్ ఏర్పాటు చేసి అవసరమైన మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాల్టీలలో 100శాతం పన్నుల వసూలు లక్ష్యంగా మున్సిపల్ బిల్ కలెక్టర్లు కమిషనర్లు పనిచేయాలని ఆదేశించారు. అందుకు ఆర్డీవోలు ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్లకు సహకరించాలని సూచించారు. టాక్స్ చెల్లిస్తే ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించి 100శాతం పనులు వసూలు ఎలా మున్సిపాల్టీల్లో 100శాతం నీటి పన్ను వసూలు జిల్లాలోని పరిశ్రమలలో కూడా పనులు వసూలు చేయాలని సూచించారు. జిల్లాలో పన్నుల బకాయిలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు జారీ చేయాలన్నారు. మున్సిపాల్టీలో అదనపు అంతస్తుల కళాశాలభవనాల, పరిశ్రమల నిర్మాణం కోసం దరఖాస్తులను పరిశీలించి వెంటనే పన్నులు వసూలు చేసి అనుమతులు మంజూరు చేయాలని, అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న పార్కులకు ప్రజలు ఆరోగ్యం కొరకు, అహ్లాదమ్ కొరకు వస్తుంటారని వాటిలో అవసరమైన అన్ని రకాల పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలన్నారు. చిన్నపిల్లలకు, పెద్దలకు పార్కులలో అహ్లాదకర వాతావరణ ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పార్కులలో రిపేర్లు చేయాలి అధికారులకు సూచించారు. హెచ్ఎండిఏ పరిధిలో చెరువుల పరిరక్షణ ఎఫ్ ఎన్, పీఎన్ దరఖాస్తులు పరిశీలించి ఎన్ఓసీలు జారీ చేసేటప్పుడు చెరువు లను పరిగణలోకి తీసుకోవాలని ఇరిగేషన్ రెవెన్యూ హెచ్ఎండిఏ మున్సిపల్ అధికారులు కలిసి క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తరతకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, మిషన్ భగీరథ కనెక్షన్లు తాగునీటి పైపులు లైన్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రెయినీ కలెక్టర్ మనోజ్ ఆర్డీఓ రవీందర్ రెడ్డి , పబ్లిక్ హెల్త్ అధికారి ప్రతాప్, జిల్లా ఉన్నతాధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



కేంద్రానిది ప్రజా వ్యతిరేక బడ్జెట్

బడ్జెట్‌ను ప్రజలకు అనుకూలంగా మార్చాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

సంగారెడ్డిలో బడ్జెట్ పత్రాల దహనం



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను బుధ వారం దహనం చేశారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడు తూ.. ఇది కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించే బడ్జెట్ అని విమర్శించారు. ప్రధాని మోడీ రైతు బడ్జెట్ అంటూనే రైతు రుణమాఫీకి తగిన బడ్జెట్ కేటాయించలేదన్నారు. విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం కుదేలవుతాయన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించారని, కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్న డిమాండ్‌ను పట్టించుకో లేదన్నారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో పేదలు, కార్మిక, కర్షకులకు, తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 8 మంది ఎంపీలు ఉన్న తెలంగాణకు బడ్జెట్‌లో మొండిచేయి ఇచ్చిందని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, అదానీ, అంబానీలకు అనుకూలంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందన్నారు. రైతన్నకి పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, రుణాలన్నింటినీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను ప్రజలకు అనుకూలంగా సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు, మాణిక్యం,నర్సిములు, నాయకులు అశోక్ బాలరాజ్,రమేష్, అలీ, దత్తు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల భూములు కొల్లగొట్టిన కవిత కుటుంబం



నవతెలంగాణ-పటాన్‌చెరు

బీఆర్ఎస్ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్సీ కవిత కుటుంబం బీసీలకు చెందిన నిషేధిత 5 ఎకరాల అసైన్డ్ భూమి కొల్లగొట్టారని.. ఆ భూమి రిజిస్ట్రేషన్ రద్దుచేసి అసైన్డ్ పట్టా రైతు యజమానులకు తిరిగి హక్కులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నర్సింహారెడ్డి జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ కవిత కుటుంబం రిజిస్ట్రేషన్ చేసుకున్న నిషేధిత ఐదెకరాల అసైన్డ్ భూమిని వెనక్కి తీసుకోవాలంటూ బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ఏవో పరమేష్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలోని అసైన్డ్ చట్టం 1977 ప్రకారం నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నెం. 213/2 అసైన్డ్ భూమినిషేధిత పట్టిక 22-ఎ రిజిస్టర్, అసైన్డ్ చట్టం 1977 నిషేధిత సెక్షన్ 5(1) జాబితాలో ఉండేదన్నారు. అయితే 10/2/2020 బీఆర్ఎస్ ప్రభుత్వంలో మునిస్పల్ మంత్రిగా ఉన్న కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్సీ కవిత తన రాజకీయ అధికారాన్ని అడ్డుపెట్టుకొని నిషేధిత జాబితాలో ఉన్న 5 ఎకరాలు సుమారు రూ.60 కోట్ల విలువ చేసే భూమిని కల్వకుంట్ల కవిత భర్త దేవునపల్లి అనిల్‌కుమార్ తమ్ముడు దేవునపల్లి అరుణ్ కుమార్ తన స్నేహితుల పేర్ల పైన రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఈనెల 18న హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రకారం వెంటనే రిజిస్ట్రేషన్ రద్దు చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని అలాగే గతంలో అనుభవించిన సంబంధిత అసైన్డ్ పట్టా రైతు యజమానులకు తిరిగి హక్కులు కల్పించాలని కోరారు.

కంగ్టి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ



నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టిలోని జిల్లా పరిషత్ పాఠశాలను స్థానిక ఎంపీడీఓ సత్యయ్య బుధవారం సందర్శించారు. పాఠశాలల్లో తనిఖీ నిర్వహించి.. విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, మెరుగైన విద్యానందించాలన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో ఉదయం, సాయంత్రం ఒక్కో గంట స్పెషల్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పదో తరగతిలో మొత్తం 124మంది ఉండగా అందులో ఇంగ్లిష్ మీడియం 59మంది, తెలుగు మీడియం 65మంది ఉన్నారన్నారు.పదిమంది విద్యార్థులకు ఒక్కొక్క ఉపాధ్యాయుడు దత్తత తీసుకుని ఫైనల్ ఎగ్జామ్స్ కొరకు ప్రిపేర్ చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని.. వారి చదువు మెరుగుపడేలా చూడాల న్నారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారో వారి ప్రొగ్రెస్ రిపోర్ట్ వారానికి ఒకసారి రివ్యూ చేసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ర్థులు ఇంకో ఇరవై రోజులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్ అవుతుందన్నారు.శ్రద్ధతో చదివితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచిం చారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేసి ఇద్దరు సన్వయంతో ఉండి వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఇళ్ళ స్థలాలివ్వాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించాలని, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.5లక్షల ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డిఓ ఆఫీస్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడు తూ.. మున్సిపల్ కార్మికులు నిరుపేదలని.. ఇంటి కిరాయిలు కట్టడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వస్తున్న జీతాలు సరిపోక అనేక ఇబ్బందులు పడుతున్నారని అందుకు కార్మి కులకు ఇళ్ళ స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు పార్లమెంట్ ఎన్నికలలో డ్యూటీ చేసిన డబ్బులు ఇప్పటి వరకూ రాలేదన్నారు. తక్షణమే పై సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్(సీఐటీయూ) నాయకులు యశోదమ్మ, మాణిక్, శ్రీనివాస్, పాండు తదితరులున్నారు.



నవతెలంగాణ
6
సంగారెడ్డి
గురువారం | 20 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని ముత్తంగి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అక్క మహం కాళి సహిత కామారతి బీరప్ప విగ్రహ ప్రతి ష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్‌గౌడ్, లింగారెడ్డి, మెరాజ్ ఖాన్, సందీప్, రామకృష్ణ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ఛలో విద్యుత్ సౌదాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 20000 మంది ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులో కన్వర్షన్ చేయాలని, విద్య అర్హతను బట్టి ప్రమోషన్‌లు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరిం చాలని రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా నేటి చలో విద్యుత్ సౌదాను జయప్రదం చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మన్ రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20000 మంది అనేక ఏండ్లుగా పనిచేస్తున్నా.. నేటికీ పర్మినెంట్ కావడం లేదన్నారు. గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పని చేయించుకున్న పర్మినెంట్ చేయలేదని, కాంగ్రెస్ నాయకత్వం అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రికి సంబంధిత మంత్రిలకు తెలియజేసినా.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉందన్నారు. ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని నేడు జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



ఉజ్జీవకూటముల జాతరలో నరోత్తం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ గ్రామ శివారులో జరుగుతున్న 25వ ఉజ్జీవ కూటముల జాతరలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం బుధవారం పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవుడి దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కాగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారికి నిర్వాహకులు బొకేతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, సరిత, రేణుక, పాస్టర్లు రాజారావు, జాతర కమిటీ నిర్వాహకులు, యూత్ సభ్యులు తదితరులున్నారు.



బర్డ్ ఫ్లూ వ్యాధి నియంత్రణకు తనిఖీలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఇతరా రాష్ట్రాల నుంచి బర్డ్ ఫ్లూ వ్యాధి తెలంగాణలో విస్తరించకుండా సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు పశు వైద్యాధికారి డా. గణేష్ తెలిపారు. కర్ణాటక సరిహద్దు హుసెల్లి చెక్‌పోస్ట్ వద్ద పశు సంవర్ధక శాఖ, పోలీస్‌ల ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం మండలంలోని రుక్మాపూర్, న్యామతబాద్‌లోని కోళ్ల ఫామ్‌ను పరిశీలించారు. బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాజీద్ తదితరులు ఉన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-న్యాల్‌కల్

గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన హుసెల్లీ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంశోల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రభు(31) జహీరాబద్ నుంచి వస్తుండగా.. న్యాల్‌కల్ మండలంలోని కర్ణాటక సరిహద్దు హుసెల్లి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దాంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య పున్నెమ్మ ఫిర్యాదు మేరకు హద్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేవునిచెరువులో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని దేవునిచెరువులో బుధవారం రోజున గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుని వివరాలు తెలిస్తే.. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్‌కు 8712656746 ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు.



మిర్జాపూర్(బి) ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్


ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు.. మిర్జాపూర్(బి) ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మారుతీ రాథోడ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించాల్సిన బాధ్యత పాఠశాల హెచ్‌ఎంలదే అన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పాఠశాలల్లో డిజిటల్ పరికరాల వినియోగం, డిజిటల్ తరగతుల నిర్వహణ గురించి వివరించారు. కాగా సబ్జెక్టుల గురించి పలు అంశాలపై కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజ్ కుమార్ రాజిరెడ్డి సంగీత, కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులకు వివరించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ నాణ్యతగా ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో హెచ్‌ఎంలు ఉపాధ్యాయులు సమియోద్దీన్ , వెంకట్ రెడ్డి, సంగమేశ్వర్, సిఆర్పి రవి, దత్తు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



మేలుజాతి పశు పోషణతో లాభాలు పొందాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

పాడి రైతులు ఆర్థికంగా లాభాలు పొందాలంటే మేలుజాతి పాడి పశువులను పెంచుకోవాలని, వాటి పోషణ ఆరోగ్యంపై తగిన జాగ్రతలు తీసుకోవాలని పశు వైద్యాధికారి గణేష్ తెలిపారు. న్యాల్‌కల్ మండలంలో మిర్జాపూర్ (ఎన్) గ్రామంలో జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, పశువులకు గర్భస్థ పరీక్షలు, సాధారణ చికిత్సలు చేశారు. అవసరం ఉన్న వాటికి తగిన మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి గణేష్ మాట్లాడుతూ.. మేలుజాతి పశు పోషణ పెంపకం ఆరోగ్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. దూడలకు. నట్టల నివారణ మందులు వేసినట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్‌వైజర్ తుక్కారెడ్డి గోపాలమిత్రలు ధనరాజ్, జనార్ధన్‌రెడ్డి, నాగప్ప పాల్గొన్నారు.



ఎస్ఎస్‌వి రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మామిడ్గి శివారులోని ఎస్ఎస్‌వి రెస్టారెంట్ హోటల్‌లో బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడికి చేరకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. రెస్టారెంట్లు గదుల్లో టేబుల్లు, కుర్చీలు, ద్విచక్ర వాహనం దగ్ధమయ్యాయి. మొత్తంగా దాదాపు రూ.40 లక్షల విలువైన ఆస్తి నష్టం వాటిల్లిందని హోటల్ యాజమాన్యం తెలిపింది. పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకొని.. మండలంలోని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామంలో గల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. శివాజీ తన పరిపాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. శివాజీ అనుసరించిన పరిపాలన విధానాలు, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. భవిష్యత్ తరాలకు శివాజీ ఆదర్శాలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలు, పట్టణాల పరిధిలో సొంత నిధులతో విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రామస్తులు వీరేశం గౌడ్, సంతోష్, భవేశ్, సందీప్, వేణుగోపాల్, వినోద్, బలరాం, అజయ్, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, శివ, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు శివాజీ అజేయ స్ఫూర్తిని, దార్శనిక నాయకత్వాన్ని, భారత చరిత్రకు చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీ వీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ వీ.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ జి.శివకుమార్, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఆర్.బందన్‌కుమార్ మిశ్రా, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అధ్యాపక సభ్యులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి, శివాజీ మహారాజ్ శాశ్వత వారసత్వాన్ని, ఆయన నిలబెట్టిన విలువలను ప్రతిబింబిస్తూ, ఆయనకు హృదయపూర్వక నివాళ్లర్పించారు. శివాజీ మహారాజ్ పాలన, ఆయన ప్రగతిశీల విధానాలు, వ్యూహాత్మక యుద్ధం, న్యాయం పట్ల నిబద్ధత వంటివి విభిన్నంగా ఉండేవన్నారు. ఆ వారసత్వాన్ని భారతదేశ చారిత్రక, సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగంగా చేస్తాయన్నారు.జాతీయ చిహ్నాలను గౌరవించడంలో, భవిష్యత్ తరాలకు వాటి విలువలను అందించడంలో గీతం విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని పేర్కొన్నారు.

పటాన్‌చెరు మండలంలోని లక్డారం గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, ఉప సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ.. శివాజీ తన పాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, మల్లేష్, శివాజీ యూత్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మల్లేష్, కర్ణాకర్,శివాజీ యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు కూడలిలో ఉన్న శివాజీ చౌక్ వద్ద శివాజీ విగ్రహానికి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ తన పరిపాలనలో అష్ట ప్రధానమంత్రి మండలి వ్యవస్థ ద్వారా సలహాలు, సూచనలు పొంది అనేక పాలనా సంస్కరణలు తెచ్చారన్నారు. ఆనాటి కాలంలోనే జమీందారి వ్యవస్థకు బదులుగా రైత్వారీ వ్యవస్థ అమలు చేసి మహాచక్రవర్తిగా ఖ్యాతి పొందారన్నారు. ఆయన స్ఫూర్తితో అందరూ ముం దుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి మహేష్‌కుమార్, కార్యవర్గ సభ్యులు సాయి వరలా, జగన్, వడ్లభరత్, ఎర్రోళ్ల బేతయ్య శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిందు హృదయ సామ్రాట్ బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక కార్యా లయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ శివాజీ చూపిన మార్గాన్ని ఎంచుకొని నేటి యువత సన్మార్గంలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అఖిల్, గణేష్,ప్రణయ్, సాయి, మహేష్, రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : నాగలిగిద్ద, మనూర్ మండలాల పరిధిలోని కారస గుత్తి, కారముంగి, దామర్ గిద్దా, ఎల్గొయి, తిమ్మాపూర్, మైకోడ్, పులకుర్తి తదితర గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. శివాజి విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేశారు. ర్యాలీ నిర్వహించారు.

సదాశివపేట : శివాజీ సేన, హిందూ సంఘాల ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం పట్టణంలోని గాంధీ చౌక్, శాస్త్రిరోడ్, హైవే గుండా ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మెటల్‌కుంట, ఖలీల్‌పూర్, న్యాల్‌కల్, రేజింతల్ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా యువకులు బైక్ ర్యాలీ చేపట్టారు. ప్రధాని కూడళ్ల వద్ద గల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నిర్వహించారు. పలువురు యువకులు స్వచ్ఛంద సంఘాలు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిన్నారం మండల హిందూ జాగరణ సమితి, శివాజీ యువజన సంఘం నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. జిన్నారం పెద్దమ్మ గూడ గ్రామ శివారులో గల శివాజీ విగ్రహం వద్ద వేడుకలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హిందూ జాగరణ సమితి అధ్యక్షుడు వడ్ల ఆనంద్ చారి మాట్లాడుతూ.. శివాజీ దేశాన్ని హిందూ సామ్రాజ్య ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ప్రభుత్వం శివాజీ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు , బిజెపి నాయకుడు ప్రతాప్ రెడ్డి తదితరులు చత్రపతి శివాజీ మహారాజ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, బ్రహ్మేందర్, శ్రీనివాస్, మంద రమేష్, పుట్టి భాస్కర్, చాకలి శ్రీనివాస్, విష్ణుమూర్తి చారి, సత్యనారాయణ యాదవ్, రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : మండల కేంద్రమైన పుల్కల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ఛత్రపతి శివాజీ యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చత్రపతి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.












కార్తీక్‌ను అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇటీవల జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సంగారెడ్డి పట్టణానికి చెందిన ఇష్ట జూనియర్ కళాశాల విద్యార్థి పి.కార్తీక్ 99.17 పర్సంటైల్ సాధించి ప్రతిభ కనబర్చాడు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ క్రాంతి వల్లూరు తన కార్యాలయంలో కార్తీక్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో లక్ష్యం పెట్టుకొని చదవాలన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే మంచి విజ యాలు సాధించవచ్చునన్నారు. కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. ఇష్ట కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అనుభవం కలిగిన అధ్యాపక బృందం క్రమ శిక్షణతో విద్యార్థులకు చదువుల్లో నైపుణ్యం అందించడంలో ఇష్ట కళాశాల ముందుంటుందని కలెక్టర్‌కు తెలిపారు. ప్రణాళిక బద్ధంగా విద్యను బోధించడం తమ కళాశాల ప్రత్యేకత అని కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, వైస్‌ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం పాల్గొన్నారు.



నెరవేరిన టీచర్ ఉద్యోగుల కల

జిల్లాలో 67 మందికి ఉద్యోగాలు..

నవతెలంగాణ-రాయికోడ్



ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి ప్రభుత్వం ఎస్జీటీ ఉద్యోగాలను డీఈడీ, బీఈడీ అభ్యర్థులతో 70:30తో భర్తీ చేసే విధంగా ప్రణాళిక రూపొందించింది. అయితే డీఈడీ చేసిన అభ్యర్థులు ఎస్జిటి ఉద్యోగాలు పూర్తిగా తమకే ఇవ్వాలని డిమాండ్ చేయడంతో నాడు వారితోనే ఉద్యోగాలను భర్తీ చేసింది. కాగా అప్పటికి అప్పుడే ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకున్న బీఈడీ అభ్యర్థులు తమ ఎస్జీటీలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా హైకోర్టు, సుప్రీంకోర్టులను సైతం ఆశ్రయించారు. 17 ఏళ్ల తర్వాత కోర్టు తీర్పు ఆధారంగా ప్రభుత్వం వారికి కాంట్రాక్టు పద్ధతిలో ఎస్జిటి ఉద్యోగాలు కేటాయించింది. సంగారెడ్డి జిల్లాకు చెందిన 67 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగం వస్తుందో రాదో అని ఇన్ని రోజులు బాధలో ఉన్న అభ్యర్థుల సుదీర్ఘ ఎదురు చూపులకు తెరపడింది. దాంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.

సింగారి సంగమేశ్వర్ అలుపెరగని పోరాటం..



రాయికోడ్ గ్రామానికి చెందిన సింగారి సంగమేశ్వర్ 2008 డీఎస్సీకి సెలెక్ట్ అయి ఉద్యోగం రాకపోవడంతో న్యాయపోరాటం చేస్తానని.. 2008 డీఎస్సీ సెలెక్టెడ్ బి.ఎడ్ క్యాండిడేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి పోరాడాడు. హైకోర్టు సుప్రీంకోర్టులో పిటి షన్ సవాల్ చేసి 17 ఏండ్లు నిరంతరం అలుపె రుగని పోరాటం చేసి న్యాయం సాధించేవరకు పోరాడి 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 17 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత టీచర్ ఉద్యోగం రావడం సంతోషమే కానీ.. తమకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు పద్ధతిన కాకుండా రెగ్యులర్ పోస్టింగ్ ఇచ్చి ఉంటే బాగుండే దన్నారు. 2010లోనే తమకు కౌన్సిలింగ్ నిర్వహించారని.. ఇన్నేళ్లు నష్టపోయామన్నారు. ఎంతోమంది సర్వీస్‌ని కోల్పో యారన్నారు. ప్రస్తుతం ఇచ్చిన కాంట్రాక్టు టీచర్ ఉద్యోగం కూడా సుదూర ప్రాంతానికి వేశారన్నారు.. వచ్చే జీతం రవాణా ఖర్చులకు సరిపోతుందని... ప్రభుత్వం ఆలోచించి ప్రస్తుతం ఉద్యోగంలో చేరిన కాంట్రాక్టు టీచర్లు వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు.

టాలెంట్‌టెస్ట్‌లో ఆర్‌ఎల్‌ఆర్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-జహీరాబాద్

సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన నేషనల్ లెవెల్ టాలెంట్ టెస్ట్‌లో ఆర్‌ఎల్‌ఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపల్ కవితా రెడ్డి తెలిపారు. స్థానిక పాఠశాల ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. సుచిరిండియా ఫౌండేషన్ నిర్వహించిన నేషనల్ లెవెల్ టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనపరిచిన డాక్టర్ ఆర్‌ఎల్‌ఆర్ పాఠశాల విద్యార్థులకు పురస్కార అవార్డు లభించిం దన్నారు. ఫిబ్రవరి 16వ తేదీ ఆదివారం సాయంత్రం లలిత కళాతో రణంలో జరిగిన అవార్డ్ ప్రదానోత్సవం కార్యక్రమంలో అవార్డులు ప్రధానం చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుమ్మల నాగేశ్వరరావు, సినీ నటుడు శ్రీరావు రమేష్‌లు వచ్చారన్నారు. తమ పాఠశాల విద్యార్థులు 9 మంది అవార్డులు పొందారన్నారు. పదో తరగతికి చెందిన జి.వర్షిత స్టేట్ సెకండ్ ర్యాంక్ రావడంతో.. రూ.5,000 రివార్డు అందజేశారన్నారు. పదో తరగతికి చెందిన లుక్న లఖాత్, 9వ తరగతికి చెందిన సపుర తద్దిస్, 8వ తరగతికి చెందిన ఎం.శ్వేత, 7వ తరగతికి చెందిన అక్సా ఫాతిమా, 6 తరగతికి చెందిన బి.దాక్షాయిని,2 వ తరగతికి చెందిన డి.శ్రీకృతి, 2 తరగతికి చెందిన గిరీష్ రాథోడ్ మరియు 1వ తరగతికి చెందిన హెచ్.అఖిలేష్ ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారన్నారు. ఈ సందర్భంగా అవార్డులు సాధించిన విద్యార్థులకు పాఠశాల చైర్మెన్ లక్ష్మారెడ్డి అభినందించారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-జిన్నారం

ఉమ్మడి జిన్నారం మండల పరిధిలోని అన్ని గ్రామాలకు నేడు(గురువారం) విద్యుత్ సరఫరాలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అంతరాయం ఉంటుందని గుమ్మడిదల ఎడి ఇ దుర్గాప్రసాద్, జిన్నారం బొంతపల్లి ఏఈలు వెంకటేశ్వర్లు, రవీందర్‌లు తెలిపారు. 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు. జిన్నారం, దుండిగల్ ఎంఎర్ ఫోర్స్ అకాడమీ, బొంతపల్లి, గుమ్మడిదల, గడ్డపోతారం ఎస్ఎస్-1, ఎస్ఎస్-2 నల్లవల్లి,కానుకుంట, సోలక్ పల్లి ,శివనగర్ సబ్ స్టేషన్‌లకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు పారిశ్రామికవేత్తలు విద్యుత్ అంతరాయం పట్ల సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కందిలో ఇందిరమ్మ మోడల్ ఇండ్లకు భూమి పూజ



నవతెలంగాణ-కంది

ఇందిరమ్మ హౌసింగ్ పథకంలో భాగంగా మండల కేంద్రంలోని కంది, చేర్యాల గ్రామాల్లో మోడల్ హౌస్ నిర్మాణానికి హౌసింగ్ ఏఈ మాధవ రెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ మండలానికి ఒక్కొక ఇందిరమ్మ మోడల్ ఇండ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జోగన్న, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మనూర్



నాగలిగిద్దా, మనూర్ మండలాల్లో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం భూమి కనిపిస్తే చాలు దళారులు జేసీబీలతో తవ్వి ట్రాక్టర్‌లు, టిప్పర్‌ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. అధికారులు పట్టించుకోవడంతో దళారుల దందా జోరుగా జరుతు న్నదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డోరు లేకుండా ట్రాక్టర్‌లలో వేసుకొని వెళ్తుండడంతో.. రోడ్డు పైన మొరం పడి వాహనదారులకు ఇబ్బంది కల్గుతుంది. పెద్ద గుంతలు తవ్వడం వల్ల వర్షాలు పడినప్పుడు ప్రమాదాలు సైతం జరుగుతు న్నాయి. అంతేకాకుండా డవ్వూరు గ్రామ శివారులో సోలార్ నుంచి నారాయణ ఖేడ్ సబ్‌స్టేషన్‌కు వేసిన స్తంభాల చుట్టూ మట్టిని తవ్వుతుండడం గమనార్హం. రోడ్డు పక్కన తవ్వినా పట్టించుకునే నాథుడే లేడని.. పలువురు మండిపడుతున్నారు.

వర్గీకరణ బిల్లు తీర్మానంలో మంత్రి కృషి అమోఘం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేయడంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషి అమోఘని కాంగ్రెస్ నాయకులు రాజీవ్, బీఆర్‌సిపి నాయకులు ఎల్‌వేణు, సామాజిక కార్యకర్త మురహరి, కాంగ్రెస్ నాయకులు మొయిజ్‌లు అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని ఒప్పించడానికి, జనాభా దామాషా ఎవరి ఫలాలు వారికీ అందేలా అసెంబ్లీలో తీర్మానం పొందేల విశేషమైన కృషి చేసి, అది కార్యరూపం దాల్చడంలో మంత్రి జ్ఞాన వాగ్దాటి కృషి ఎంతో ఉన్నదన్నారు. మంత్రి దామోదర్‌కి మాదిగ అనుబంధ కులాలు జాతి పక్షాన ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ప్రజల మన్ననలు పొందుతామన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పుల్కల్



మండల కేంద్రమైన పుల్కల్ గ్రామానికి చెందిన బోయిని నవీన్ కుమార్ 108 వాహనంలో విధులు నిర్వహించేవాడు. కాగా అతడికి విపరీతమైన కడుపు నొప్పి రావడంతో గడ్డి మందు తాగి ఇటీవలే మృతి చెందాడు. దాంతో మహబూబ్‌నగర్ జిల్లా 108 సిబ్బంది మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేలు, సంగారెడ్డి జిల్లా 108 సిబ్బంది రూ.5 వేలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవీన్ కుటుంబానికి అండగా 108 సిబ్బంది ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంల్లో మహబూబ్‌నగర్, సంగారెడ్డి, 108 సిబ్బంది ఉన్నారు.

వరి ధాన్యం కొనుగోలులో రైతులకు అవగాహన

- మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్



నవతెలంగాణ-చేగుంట

యాసంగి వరి ధాన్యం కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్, బోనాల, చందాయిపేట, మక్క రాజుపేట, క్లస్టర్లలో రైతులకు యాసంగి వరి ధాన్యంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కోత చేపట్టేటప్పుడు హార్వెస్టర్లలో ఉండే ఫ్యాన్ బెల్టు ఆర్పిఎం వేగం పెంచాలని, తద్వారా తలు గింజలు ధాన్యంలో రాకుండా నివారించవచ్చునని సూచించారు. ధాన్యాన్ని ముందుగానే ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, తేమశాతం 17 కంటే తక్కువ ఉండాలని, ధాన్యాన్ని కచ్చితంగా జల్లెడ పట్టాలని రైతులకు తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఐకెపి సిబ్బంది స్వామి, అంజ్య నాయక్, రైతులు, పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ నిర్మాణ స్థల సేకరణ

- వేగవంతం చేయాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కేంద్రీయ విద్యాలయ నిర్మాణం చేపట్టడానికి అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో మెదక్ ఆర్‌డిఓ రమాదేవి, తహశీల్దార్ సింధురేణుకతో కలిసి కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టేందుకు భూమిని గుర్తించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, సంబంధిత నివేదికలు తయారుచేసి వాటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, తహశీల్దార్ సింధూ రేణుక, గిర్దావర్ ఆబేద్, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

కులగణన కౌంటర్ ఏర్పాటు



నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేశామని ఎంపీడీవో రాజిరెడ్డి తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము కుల గణన కోసం ఫిబ్రవరి 28 వరకు నమోదు చేసుకోవచ్చున్నారు. అన్ని కులాల వారికి మంచి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కులగణనలో ఎవరైతే నమోదు చేసుకోలేదో వారందరూ నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మొబైల్ షాప్‌లో పనిచేస్తున్న యువకుడు అదృశ్యం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణానికి చెందిన మహమ్మద్ అల్తాఫ్ (22) ఈనెల 18న అదృశ్యమయ్యాడు, ఇతను సంగీత మొబైల్ షాప్‌లో పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే ఫిబ్రవరి 18 ఉదయం 9:30 గంటలకు మొబైల్ దుకాణానికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లినాడు. రాత్రి అయినా తిరిగి రాకపోయేసరికి అతని అన్న మహమ్మద్ హర్షద్, సంగీత మొబైల్ దుకాణానికి వెళ్లి అడగగా అతను షాప్‌కు రాలేదని తెలిపరు. వెంటనే వారు చుట్టుపక్కల బందుల వద్ద వెతికిన ఇలాంటి ఆచూకీ లభించలేదు తదుపరి అతని ఫోన్‌కు ఫోన్ చేయగా స్విచ్చాఫ్ వస్తుంది. మహమ్మద్ హర్షద్ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చికోడ్ పాఠశాలలో స్వయం పరిపాలన



నవతెలంగాణ-పాపన్నపేట

మండల పరిధిలోని చికోడ్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించా రు. డీఈవోగా మహేష్, ఎంఈఓగా ఋత్విక్ రాజు, ప్రధానోపాధ్యాయులుగా నందిని ఉపాధ్యాయులుగా చంద్రకళ, కీర్తిమణి, రాకేష్, అఖిల్, అరుణ్, భరత్, జగదీష్ వ్యవహరించారు. వీరి పనితీరును ఉపాధ్యాయులు కిషన్, అంజనా చారి, ఆనందం, పద్మా, మౌనిక,నవీన్ కుమార్ పరిశీలించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో కమ్మరి సదానందం బుధవారం అకస్మాత్తుగా చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం పార్టీ నాయకులు చేత అందజేశారు. గ్రామస్తులు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు సీనియర్ నాయకులు జేల్లా దుబ్బ రాజా గౌడ్, మొహమ్మద్ గౌస్, వై శ్రీనివాస్ గౌడ్, కే అంజా గౌడ్, వై లింగం, జె రాజా గౌడ్, డి బాలరాజు, కుమ్మరి శంకర్, బంగారం పరుష గౌడ్, కేశాల యాదగిరి, కేశాల నారాయణ, అనుప యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహకారం అందించిన మహేష్ గుప్త



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలో సామాజి క సేవలో పలువురికి జిల్లా పరిషత్ ఆర్థిక, ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఆర్థిక సహకారం అందజేశారు. మండలంలోని గంగాయిపల్లి గ్రామానికి చెందిన బందెల నర్సిములు ఆకస్మాత్తుగా మరణించగా బాధిత కుటుంబానికి మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అందించిన రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ యువత మండల అధ్యక్షులు తాటి పవన్ గుప్త, తలారి బాలేష్, పద్మచారి, శ్రీనివాస్, హుస్సేన్ బుధవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ గుప్త మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన పబ్బ మహేష్ గుప్తకు కృతజ్ఞతలు తెలిపారు.

వధువు కుటుంబానికి ఆర్థిక సహకారం

మండలంలోని కండెగారి తిరుమలేష్ కూతురు మమత వివాహానికి మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అందించిన రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ నాయకులు చిక్కుడు బాలేష్, కుమ్మరి శంకర్, ఉడుత శివులు, దొడ్ల భూమయ్య,కండె, వెంకటేష్, కండె గోపాల్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాజేశ్వర శర్మ



నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా శలాక రాజేశ్వరశర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం తూప్రాన్ పెద్ద చెరువు కట్ట పై ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించి, ఏక గ్రీవంగా తీర్మానించి ప్రతిపాదించారు. కాగా మార్చి 18న జిల్లా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో లాంఛనంగా ఎన్నికలు నిర్వహించి అధికారికంగా ప్రకటిస్తారని తెలిపారు. మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం మూడు డివిజన్ల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మార్చి 18న ఎలక్షన్స్ రాజేశ్వర శర్మను జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సోమయాజుల రవీంద్ర శర్మ, ఉదయ్ కుమార్ శర్మ, శలాక రాజేశ్వరశర్మ మెదక్ డివిజన్ అధ్యక్షులు లింగమూర్తి శర్మ, బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

- సబ్కా వికాస్ కహా హై
- బడుగు బలహీన వర్గాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-మెదక్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించాలని, రైతులకు, కార్మిక వర్గానికి, పేదలకు, బలహీన వర్గాలకు అధిక నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏ.ఓ యూనుస్‌కు విన తి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మిక వర్గానికి, రైతులకు, సంక్షేమ పథకాలకు అధిక నిధులు కేటాయించలేదని విమర్శించారు. దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై 4% సంపద పన్ను ప్రవేశపెట్టాలన్నారు. కార్పొరేట్ పన్నులు పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ వారికి అప్పగించరాదని, ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ చేయరాదన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలైన ఉపాధి హామీ పథకానికి కూడా నిధులు అధికంగా కేటాయించలేదన్నారు. విద్యా, వైద్య రంగాలకు 50 శాతం నిధులు పెంచాలన్నారు. కార్మికులు, రైతులు పేదలకు కొనుగోలు శక్తి పెంచే విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు ఉండాలన్నారు. వెనుకబడిన తరగతులకు అధిక నిధులు బడ్జెట్‌లో కేటాయించకుండా సబ్ కా వికాస్ ఎలా సాధ్యమవుతుందన్నారు. పేదలను విస్మరించి, సంపన్నులకు అధిక రాయితీలు బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. మహిళా శిశు సంక్షేమానికి, స్కీం వర్కర్లకు గౌరవ వేతనం అమలు చేయాలన్నారు. నామమాత్రపు కేటాయింపులు సరికాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బడ్జెట్‌ను సవరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ. మల్లేశం, కోరెంకల మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలలో సహకారనిధి డిపాజిట్



నవతెలంగాణ-శివ్వంపేట: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో నెలవారిగా సులువుగా ఉండే సహకారనిధి డిపాజిట్ పథకం అమలు చేస్తున్నట్లు డీసీసీబీ నర్సాపూర్ బ్రాంచి మేనేజర్ అభినవ్ అన్నారు. సహకార నిధి డిపాజిట్‌లపై బుధవారం పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ సహకార నిధి డిపాజిట్ పథకంలో చేరిన ప్రతి సభ్యులు కూడ డిపాజిట్ చేసిన మొత్తాన్ని 8 సంవత్సరాల 9 నెలలలోనే రెట్టింపు చేసుకోవచ్చునని సూచించారు. డీసీసీబీ ద్వారా తక్కువ వడ్డీకే అన్నిరకాల రుణలు అందించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. సహకార నిధి డిపాజిట్ ఈనెల 25వ తేదీ ఆఖరు తేదిగా నిర్ణయించామని తెలిపారు. రైతులందరు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ నర్సాపూర్ బ్రాంచి ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణాకర్, సీఈఓ మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విధులకు డుమ్మా కొట్టిన టీచర్‌పై ఎంఈఓ ఆగ్రహం



నవతెలంగాణ-పాపన్నపేట

పై అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డ్యూటీకి గైర్ హాజరైన ఉపాధ్యాయుడు బోయిని రమేష్ పై ఎంఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని శేరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ ఎలాంటి సమాచారం లేకుండా విధుల కు గైర్ హాజరు అయ్యాడని, ఎంఈఓ ప్రతాపరెడ్డి వెల్లడిం చారు. బుధవారం 9:45 నిమిషాలకు తమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయగా ఆయన విధులకు హాజరు కాలేదని, కనీసం లివ్ కూడా పెట్టలేదని, ఈ విషయమై పాఠశాలలో ఉన్న మరో టీచర్ను ప్రశ్నించగా, తమకు కూడా ఏలాంటి సమాచారం లేదన్నారని ఎంఈఓ వివరించారు . మారుమూల గ్రామమైన శేరి పల్లి ప్రాథమిక పాఠశా లలో పది మంది విద్యార్థులు ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారని, విరు ఇష్టానుసారంగా విధులకు హాజరవు తున్నారని సమాచా రం మేరకు తాము తనిఖీ చేశామన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు బోధించడంలో సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తమ పరిశీలనలో నిర్ధారణ అయింద న్నారు. ఇకముందు ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

ఈ ప్రాంతాన్ని కలుషితం చేసే డంపింగ్ యార్డ్ మాకొద్దు

- హైదరాబాద్ కంపు వద్దే వద్దు
- బీఎస్పీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిల్లా ఇన్చార్జి కూతాడి నర్సింలు
- మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మహిళలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ప్రాంతాన్ని కలుషితం చేసే డంపింగ్ యార్డ్ ఈ ప్రాంతంలో నిర్మించవద్దంటూ బీఎస్పీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిల్లా ఇన్చార్జి కూతాడి నరసింహులు అన్నారు. డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి మూడవ రోజుకు చేరింది అయితే ఈ రిలే నిరాహార దీక్షకు బీఎస్పీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కూతాడి నరసింహులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో పల్లెల్లో పర్యావరణాన్ని కలుషితం చేసి పచ్చని అడవిలో చిచ్చు పెడుతున్న డంపిం గ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు చేపట్టొద్దన్నారు. నిర్మాణం చేపట్టొద్దని, ఈ డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపడితే భవిష్యత్తు భావితరాలకు ముప్పు వాటిల్లుతుందని ఇట్టి డంపింగ్ యార్డ్‌ను పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఏకమై డంపింగ్ యార్డు నిర్మాణాన్ని చేపట్టనియ్యవద్దని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ రిలే నిరాహార దీక్షకు మేము సైతం అంటూ భారీగా తరలివచ్చిన మహిళలు దీక్షలో పాల్గొని మద్దతు ఇచ్చారు. డంపు యాడు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు బీఎస్పీ పార్టీ ఆర్గనైజర్ సారా రవి గౌడ్, తాళ్ల జనార్దన్ గౌడ్, దావూద్, ఆంజనేయులు గౌడ్, రాజేందర్, సాగర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 20న చలో విద్యుత్ సౌదను జయప్రదం చేయాలి

- విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి
- టీవీ ఏసి జేఏసీ మెదక్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జిన్నా నాగరాజు



నవతెలంగాణ-తూప్రాన్ : రాష్ట్రంలో 20 వేల మంది తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్‌లను కన్వర్షన్ చేయాలని కోరుతూ ఈ నెల 20న టీవీ ఏసీ జెఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో విద్యుత్ సౌదను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ మెదక్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జిన్నా నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికు లను రెగ్యులర్ పోస్టుల్లో కన్వర్షన్ చేయాలని, వారి విద్యా అర్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్, జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్, పోస్టులను ఇవ్వాలని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహిస్తున్నాం. గతంలో కూడా విద్యుత్ శాఖ మంత్రికి, సీఎం దృష్టికి కూడా ఆర్టిజన్ సమస్యలను తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే మేనేజ్మెంట్ దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం మేనేజ్మెంట్ నుంచి ఎలాంటి స్పందన లేనందున ఈ నెల 20న చలో విద్యుత్ సౌద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్టిజన్ కార్మికులు యూనియన్‌లకతీతంగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సైబర్ నేరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-పాపన్నపేట

సైబర్ నేరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని పావన్నపేట ఏఎస్సై నంగన్న తెలిపారు. బుధవారం పావన్నపేట మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన మహిళా నదస్సులో ఆయన మాట్లాడుతు అపరిచితుల నుంచి ఫోన్లు వస్తే జాగ్రత్తగా ఉండాలని కోరారు. ముఖ్యంగా ఓటిపిలు అడిగితే చెప్పొద్దని కోరారు. పిన్ నంబర్లను ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఎవరైన ఫోన్ చేసి, డిజిటల్ అరెస్ట్ గురించి చెపితే నమ్మొద్దని సూచించారు. అనుమా నస్పద వ్యక్తుల నుంచి ఫోన్లు వస్తే, దగ్గరి వారికి ప్రమాదాలు జరిగినట్లు, సీరియస్ గా ఉన్నట్లు చెపితే నమ్మ వద్దని, సంబంధీకులకు ఫోన్ చేసి నిర్ధారించుకోవాలని కోరారు. కాలేజీ విద్యార్థినులు, నంతకు వచ్చిన మహిళలు, పోలీసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పోలీసులు బుధవారం ప్రజల భద్రత కోసం సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వ్యక్తిగత వివరాలు బ్యాంకింగ్ వివరాలు ఓటిపి ఎవరితో పంచుకోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయరాదన్నారు. గూగుల్లో కస్టమర్ కేర్ నెంబర్ వెతక వద్దన్నారు. ఆయా వెబ్సైట్లో మాత్రమే చూసుకోవాలని సూచించారు. బహుమతులు గెల్చుకున్నారనే మెసేజ్ ఫోన్ కాల్స్ గాని ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దన్నారు. సైబర్ నేరానికి గురైనచో వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేయండి అని సూచించారు. పై విషయాలన్నీ ప్రజలకు వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పోలీసులు పాల్గొన్నారు.



పంచాయతీల కోసం చేసిన అప్పులు కట్టలేక పోతున్నాం

- పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- ఎంపీడీవోకి వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామ పంచాయతీలలో పనుల కోసం చేసిన అప్పులు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే బిల్లులు చెల్లించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మధులత కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలోని గ్రామాల తండాల, వార్డుల్లో అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో గ్రామపంచాయతీ కార్యదర్శులం నిత్యం గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. నిధులు రాకున్నా అప్పులు చేసి గ్రామంలోని మంచినీటి విద్యుత్, మురికి కాలువల సమస్య తలెత్తకుండా చూస్తున్నామన్నారు. చాలీచాలని జీతాలతో బతుకు బండిని లాగిస్తూ గ్రామాల అభివృద్ధికి ఎంతగానో సహాయపడుతున్న మన్నారు. అయితే గ్రామ కార్యదర్శులు తమకు గత కొంత కాలంగా నిధులు రాక చేసిన అప్పులకు వడ్డీ కట్టలేక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలంటూ స్థానిక ఎంపీడీవో మధులతకు గ్రామ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఉన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు











నవతెలంగాణ-పాపన్నపేట

సనాతన ధర్మ పరిరక్షకుడు, హిందూ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ చేసి వేడుకలు పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడలో బుధవారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కుర్తివాడ గ్రామ మెయిన్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని కొండాపూర్ సంగ్రామ్ మహారాజ్ అట్టహాసంగా ఆవిష్కరించారు. సాయంత్రం జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమం విద్యుత్ దీపాలు, టపాకాయలు, కరతాళ ధ్వనులతో మారు మ్రోగింది. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి సైతం అనేక మంది పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా సంగ్రామ్ మహారాజ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో శివాజీ మహారాజ్ పాత్రను వివరించారు. సనాతన ధర్మ పరిరక్షణకు శివాజీ చేసిన కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని, దేశభక్తిని కలిగి ఉండాలని, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై ఉండాలన్నారు. భారత సంస్కృతిని, సంస్కృతి గొప్పదనాన్ని కాపాడుతూ రేపటి తరానికి అందించాలని యువతకు సూచించారు. అంతకుముందు దేవదర్ మహారాజు (కీని, బిచ్చుంద) జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులిరువురు మహారాజులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు వెంకట రమేష్ శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని పెద్ద తండా, శేరి పల్లి గ్రామాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద తాండాలో యువ నాయకులు భాషా, నితిన్ నాయక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించగా శేరిపల్లిలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చరిత్రలో స్ఫూర్తి దాయకమని, యువత ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బిక్యా నాయక్ , సందీప్, వినోద్, మోహన్, నవీన్, జగన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ మహనీయుని త్యాగాన్ని స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నామన్నారు. భారత దేశంలోని హిందువుల కోసం పోరాటం చేసిన యోధుడని కొనియాడారు. మొగల్ చక్రవర్తులను గడగడలాడించిన వీర యోధుడని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పప్పుల సిద్ధరాంరెడ్డి, చంద్రశేఖర్ చిమ్మనమైన, శెనగపల్లి తిరుపతి, బండారి ప్రశాంత్, బట్ట మహేష్, పంజా మహేందర్, సందీప్, బాలరాజ్ , తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వేడుకలను బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు భూమన్న, జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తాలోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సమాజానికి ఛత్రపతి శివాజీ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సాయిబాబా గౌడ్, నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు రసమల వెంకట్, షాడ కోటేశ్వరరావు, మన్నే సాయికుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి పోతరాజు శరత్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బి.సంపత్ గౌడ్, ఏ.మధుసూదన్, బూత్ అధ్యక్షులు పి.నవీన్ యాదవ్, ఎస్.రాకేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని బుధవారం నర్సాపూర్ పట్టణంలోని శివాలయం వీధిలో గల శివాజీ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయనను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నీరుడు చంద్రయ్య బాలరాజ్, రమేష్ గౌడ్, గుండం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట



సంక్షేమ వసతి గృహాలలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సూచించారు. జిల్లా కలెక్టర్ పట్టణంలోని సమీకృత వసతి గృహాల సముదాయ భవనాన్ని బుధవారం పరిశీలించి, ఈ హాస్టల్లో 235 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు కల్పిస్తున్న ఆవాస, భోజన సౌకర్యాలను పరిశీలించారు. కిచెన్ రూమ్‌లో పరిశుభ్రతను, స్టోర్ రూమ్‌లో వంట సామాగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని, హాస్టల్‌కు అవసరమైన సంపు నిర్మాణానికి ఈడబ్ల్యుఐడీసీ అధికారులచే ఎస్టిమేషన్ చేసి పంపించాలని, హాస్టల్లో ఇతర ఏ సమస్యలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని వసతి గృహ సంక్షేమ అధికారులు మల్లేష్, సత్యనారాయణలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎండి. హమీద్ ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని మర్మముల గ్రామానికి చెందిన జంజాల సాయిబాబా, ఎల్లమ్మ, దంపతుల కూతురు కళ్యాణి, వివాహానికి మర్మముల గ్రామానికి చెందిన చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మర్మాముల మన ఊరు, వాట్సాప్ గ్రూపు ద్వారా సేకరించిన రూ.30 వేలను పెండ్లి కూతురు కళ్యాణికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కళ్యాణి, వివాహానికి గ్రామస్తులు తమకు తోచినంత ఆర్థిక సాయం అందించినందుకు. పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్మాముల చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావు కోవర్టు శ్రీకాంత్

- డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు గజ్వేల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీకాంతారావు మరికొందరు నాయకులు కోవర్టుగా పనిచేస్తున్నారని డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆరోపించారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి పరిచేందుకు తాను చేస్తున్న ప్రయత్నాన్ని శ్రీకాంత్ రావు అడ్డుకుంటున్నారని, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకుపోవాలని ఆయన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. కొందరికి పదవులు రాలేదని వెళ్లిపోయి ఈ దుకాణం పెట్టినట్లు ఆయన ఆరోపించారు. పార్టీ అధిష్టానం వారిపై చర్యలు తీసుకోవాలని అందుకు సహకరించాలని కోరారు. ఇక్కడ స్థానికంగా మాజీ సీఎం కేసీఆర్ తట్టుకోని తాను పార్టీకి కట్టుబడి పని చేస్తున్నానని ఆయన చెప్పుకొచ్చారు. కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తున్నారని, కొందరు పార్టీని విచ్ఛిన్న చేస్తున్నారని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ ఇతర పదవులను ఇచ్చేందుకు తాను డబ్బులు తీసుకున్నట్లు ప్రచారం చేస్తున్నారని, ఎవరి దగ్గర కూడా తాను రెండు రూపాయలు తీసుకోలేదని అవసరం ఉంటే దేవాలయంలో ప్రమాణాలు చేయాలని ఆయన సవాలు చేశారు. పార్టీలో తలనొప్పిగా తయారైన వారిపై చర్యలు తీసుకునేందుకు సహకరించాలని కోరారు. కేసీఆర్ ఉన్నంతకాలం తాము ఎలాగూ ఎమ్మెల్యే అవుతామో లేదోనని ఆయన ఆవేదన చెందారు. నీలం మధు గజ్వేల్ నియోజకవర్గంలో సాధకబాధల్లో ముందుండాలని తాను వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉందని నర్సారెడ్డి అన్నారు. మరిన్ని నామినేట్ పదవులను త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

క్రీడాకారులకు నగదు అందజేత

నవతెలంగాణ-మర్కుక్



గ్రామీణ క్రీడాకారులు విద్యతో పాటు క్రీడాకారులలో ప్రతిభ కనబరచాలని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. మండలంలోని దామరకుంట గ్రామంలో అండర్ 16 కబడ్డీ ఆటల ఏకలవ్య కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, కోచ్ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఏకలవ్య కబడ్డీ అసోసియేషన్‌కు క్రీడాకారుల ఖర్చులకు, బోజన సదుపాయం కోసం రూ.10 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసిల ఫోరం మాజీ అధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, నాయకులు పత్తి బాబు యాదవ్, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బాలనర్సయ్య, చంద్రం గౌడ్, మహేష్, లతీఫ్, తదితరులున్నారు.

రేబర్తి కాంప్లెక్స్ పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-మద్దూరు



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రభుత్వం వంట సామాగ్రిని అందించడంతో మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాలలకు మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని రేబర్తి జెడ్పీ హెచ్ ఎస్ ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు బి.చంద్రభాను, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని శారీరకంగా మానసికంగా ఎదుగుదలకు దోహదపడేందుకు శుభ్రమైన వంట చేసేందుకు వంట సామాగ్రిని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పిలు పారుపల్లి బాలరాజు, గుంటిపల్లి నగేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జయశ్రీ, రవీందర్, భాస్కర్, రాజిరెడ్డి, శ్రీధర్, ఉపాధ్యాయులు బూరుగు కనకయ్య, శిరీష, సంపత్ కుమార్, రవి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రఫత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్‌లో, మండలంలోని చేబర్తి గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద. వేరు, వేరుగా శివాజీ జయంతి సందర్భంగా శివాజీ యూత్ అధ్వర్యంలో శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకుని అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత శివాజీ చరిత్ర తెలుసుకుని వారి అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిరెడ్డి రాంరెడ్డి, ర్యాకం యాదగిరి, తిరుపతి, చంద్రం, బాలకృష్ణ, రాంబాబు, ప్రవీణ్, తదితరులున్నారు.

కేసీఆర్ దేవుడే..

- ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఎలక్షన్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



మాజీ సీఎం కేసీఆర్ నిజంగా చెప్పాలంటే దేవుడే గజ్వేల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఎలక్షన్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విధంగా అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా అభివృద్ధి చేయలేదని చెప్పారు. తెలంగాణకు పెద్దమనిషి ఆయనేనన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలు పొందుతుందని ఆయన చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు కొందరు గొప్పగా చెబుతున్నారని లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి విజయం ఖాయమని పేర్కొన్నారు.

శివాజీ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ-నంగునూరు



మండలం సిద్దన్నపేట గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అదేవిధంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండి ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా కాచగోని నర్సింహులు గౌడ్, కోశాధికారిగా గజ్జల సతీశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా పరకాల తిరుపతి రెడ్డి, సంగు బాలకిషన్, డాకూరి భాస్కర్ రెడ్డి, గౌరబోయిన యాదగిరి, వంగర మల్లారెడ్డి, నకీర్త రాజమల్లు, బెదురు మల్లేశం, కైలాసం ,అనరాజు సాయిరాం, పొలబోయిన కిషన్, బెదురు నర్సింహులు, కత్తుల శంకర్ రెడ్డి, పరకాల భాస్కర్ రెడ్డి, రవి, కిరణ్ బాబు, దేవర కనకయ్య, అజయ్, రణదీప్ పాల్గొన్నారు.

శివాజీ వేషధారణ చిన్నారులను సన్మానించిన రామకోటి సంస్థ

నవతెలంగాణ-గజ్వేల్



శివాజీ జయంతి సందర్భంగా గజ్వేల్ హైదవ సోదరుల ఆధ్వర్యంలో కాషాయ జెండాలతో జై శివాజీ జై భవాని నినాదాలతో భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీలో శివాజీ వేషధారణలో కొందరు చిన్నారులు వారి ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. వీరి ప్రతిభకు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ వీరుడు, శూరుడు హిందువుల పాలిట దేవుడన్నారు. తిగుల్ గ్రామంలోని గాయత్రీ విద్యాలయంకు చెందిన శ్రీవర్ధన్ రెడ్డి, హర్షిత, వైష్ణవి, చరణ్, మనీష, కీర్తన, అన్విత, పృథ్వీరాజ్ విద్యార్థులు శివాజీ వేషంలో అద్భుతంగా రాణించారన్నారు. అందుకే రామకోటి సంస్థ ద్వారా వారిని సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, నాయిని సందీప్, గంగిశెట్టి రవేందర్, కాశబోయిన సందీప్, గోలి సంతోష్, నాగరాజు పాల్గొన్నారు.

మారిన బడి రూపురేఖలు



- బడిని అందంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయుడు

నవతెలంగాణ-నంగునూరు

మనసుంటే మార్గం ఉంటుంది. పని చేయాలనే తపనకు చిత్తశుద్ధి, సంకల్పం తోడైతే ఎలాంటి పరిస్థితులు అయినా అనుకూలంగా మారుతాయి. అంకిత భావంతో పనిచేస్తే పనులన్నీ సానుకూలం అవుతాయి. విధి నిర్వహణకు ప్రాధాన్యతను ఇచ్చి పని చేసే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుంది. పనిని దైవంగా భావించి విధులను నిర్వర్తించే వారు అందుబాటులో ఉన్న కొద్దిపాటి సౌకర్యాలను వినియోగించుకుని అద్భుతాలు సృష్టించగలరు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న పయ్యావుల జయపాల్ యాదవ్ పనితీరు దీనికి నిదర్శనం. ఈ పాఠశాలలో బదిలీలలో భాగంగా 2024 జూలై 1న తేదీన జయపాల్ యాదవ్ విధుల్లో చేరారు. పాఠశాల పరిస్థితులను చూసిన జయపాల్ ఒక్క క్షణం బాధపడినా... కుంగి పోలేదు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ, దాతల సహకారంతో ఆరు నెలల్లోనే పాఠశాలను నందనవనంలా తీర్చిదిద్దారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉన్నతాధికారులు ప్రశంసలు అందుకున్నారు.

తరగతి గదులు బోధనకు అనుకూలంగా మారడంతో గోడలకు రంగులు వేయించారు. గోడలపై అందంగా బొమ్మలు వేయించి సూక్తులు రాయించారు. పాఠశాలకు ఆవరణకు ప్రహరీ గోడ లేకపోవడంతో చుట్టుపక్కల ఇళ్లకు చెందినవారు పాఠశాల ఆవరణలో నిలిపేవారు. చుట్టుపక్కల నివసించే వారికి చెందిన ట్రాక్టర్లను ఇక్కడే నిలిపే వారు. దీనికి తోడు కాలనీలో ఏదైనా ఫంక్షన్లు జరిగితే పాఠశాల ఆవరణ వాహనాలతో నిండిపోయేది. ఫలితంగా బోధనకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడేవి. దీనిని దృష్టిలో పెట్టుకుని పాఠశాల ఆవరణ చుట్టూ ప్రహరీ హద్దులో మొక్కలు నాటారు. ఇందుకోసం నర్సరీ నుంచి తన ద్విచక్ర వాహనంపై మొక్కలను స్వయంగా తెచ్చారు. మొక్కలకు రక్షణగా, ఆవరణకు ప్రహరీ లాగా ట్రీ గార్డులను బిగించారు. మొక్కలు ఏపుగా పెరిగేందుకు వారానికోసారి ఎరువులు వేసి ప్రతి రోజూ నీటిని పడుతున్నారు. దీంతో పాఠశాల ఆవరణ తరగతి గదులు ఆహ్లాదకరంగా మారాయి.

దాతల సహకారంతో వంటగది నిర్మాణం

పాఠశాలలో ఆవరణలో వంటగది నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోవడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండడం వంట వారికి ఇబ్బందిగా మారింది. నిధుల కొరతతో ఆగిపోయిన వంటగది నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు కోసం విద్యా శాఖ ఉన్నతాధికారులను సంప్రదించారు. నిధులు మంజూరయ్యే అవకాశం లేకపోవడంతో దాతల కోసం వెతికారు. మిత్రుని సహాయంతో బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధిని ఫోన్ లో సంప్రదించారు. పాఠశాల పరిస్థితులకు సంబంధించిన ఫోటోలను తీసి, వీడియోను చిత్రీకరించి అమెరికాలోని బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్‌కు వాట్సాప్ ద్వారా పంపారు. స్పందించిన బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ వారు పాఠశాలకు టీవీ లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఇవ్వడానికి మాత్రమే ముందుకు వచ్చారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటగది సమస్యను వారికి అర్థమయ్యేలా వివరించి వంటగది నిర్మాణానికి సహాయం అందించేలా వారిని ఒప్పించారు. దీంతో బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ వారు జీఎస్టీతో కలిపి రూ.96,150లు మంజూరు చేశారు. ఈ డబ్బులతో జయపాల్ యాదవ్ తన పర్యవేక్షణలో నెల రోజుల పాటు సెలవు దినాలలో కూడా పాఠశాలకు వచ్చి వంటగది నిర్మాణాన్ని పూర్తి చేయించారు. దీంతో మధ్యాహ్నం భోజనం వంటగది సమస్య తీరిపోయింది.

బడిని గుడిలా కాపాడుకోవాలి

ప్రభుత్వ బడి దేవాలయం లాంటిదని నంగునూరు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పయ్యావుల జయపాల్ యాదవ్ అన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నానన్నారు. అందుకే పాఠశాల పరిస్థితులను మార్చేందుకు శ్రమించానని చెప్పారు. దాతల సహకారంతో బడికి సౌకర్యాలు కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ బడి నేర్పిన పాఠం అన్ని వర్గాల పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. పిల్లల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ప్రభుత్వ బడి ని గుడిలా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



పయ్యావుల జయపాల్ యాదవ్
ప్రధానోపాధ్యాయుడు

అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు

- విద్యార్థి దశ చాలా కీలకం
- సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారు
- ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దని, విద్యార్థి దశ చాలా కీలకమని సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారని ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కడవేర్గు గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవ్‌టీజింగ్ నూతన చట్టాల గూర్చి ఎస్ఐ, హుస్నాబాద్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక షెడ్యూల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను, గురువులను గౌరవించాలని, ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని, జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్‌లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్‌కు లేదా ప్రధానోపాధ్యాయులకు తెలపాలని, లేదా పోలీసులు, షీటీమ్స్‌ను కాని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నవీన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య



నవతెలంగాణ-మర్కుక్

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకంతో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేసినందుకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు, పార్టీ అగ్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానన్నారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం





- మండలంలో అన్ని ఏర్పాట్లు.
- గజ్వేల్ ఎంపీడీవో ప్రవీణ్

నవతెలంగాణ-గజ్వేల్

ప్రస్తుతం మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల ఏర్పాటుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తే వాటి కోసం పూర్తి ఏర్పాటు చేశారు. దీనిపై స్థానిక ఎంపీడీవో ప్రవీణ్‌తో నవతెలంగాణ నిర్వహించిన ముఖాముఖిలో పలు విషయాలను వెల్లడించారు.

నవతెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు ఎలా ఉన్నాయి?

ఎంపీడీవో : స్థానిక సంస్థల ఎన్నికలు ఎలక్షన్ కమిషన్ ఎప్పుడు నిర్వహించినా సిద్ధంగా ఉన్నాము. వాటికోసం మండలంలో 25 గ్రామపంచాయతీ, 11 ఎంపీటీసీ ఎన్నికలకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసి ఉంచాము.

నవతెలంగాణ:ఎన్ని పోలింగ్ బూతులు, సిబ్బంది ఎంతమంది?

ఎంపీడీవో : మండలంలో ఎంపీటీసీలకు 69 పోలింగ్ బూత్‌లు ఉండగా, గ్రామపంచాయతీలకు 239 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశాము. ఎన్నికల సిబ్బంది 345 మంది అవసరమని సంబంధిత శాఖ అధికారులకు నివేదికలు పంపించాము.

నవతెలంగాణ :మండలంలో తాగునీటి వసతులు ఎలా ఉన్నాయి?

ఎంపీడీవో : మండలంలో ప్రతి గ్రామ పంచాయతీకి తాగునీరు అందుతుంది. ఇప్పటివరకు తాగునీరు ఇబ్బందులు ఉన్నట్లు తమ దృష్టికి రాలేదు. అదేవిధంగా హరితహారం, పల్లె ప్రకృతి వంటి వాటికి నీటిని అందిస్తున్నాం. వేసవిలో ప్రత్యేక దృష్టి పెట్టాం. ప్రతి పంచాయతీకి అందుబాటులో వాటర్ ట్యాంకర్ ఉన్నది. అందుబాటులో ఉన్న ట్యాంకర్ ద్వారా కూడా ప్రజలు అత్యవసర సేవలను వినియోగించుకుంటున్నారు.

నవతెలంగాణ: ఉపాధి కూలీల పరిస్థితి ఏమిటి?

ఎంపీడీవో : మండలంలో ఉపాధి కూలీల ద్వారా అన్ని గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయి. మొత్తం జాబు కార్డులు 9.702 ఉండగా ప్రతిరోజు 6,328 మంది ఉపాధి పనులకు వస్తున్నారు. ప్రతి గ్రామంలో సుమారు 25 మంది వరకు పనిచేస్తున్నారు. వారికి కూలిపడేలా పనులు చేసుకుంటున్నారు. తగిన ఏర్పాట్లను చేస్తున్నాము.

నవతెలంగాణ: ఉపాధి కూలీల ద్వారా ఇతర పనులు ఏమైనా చేయిస్తున్నారా?

ఎంపీడీవో: గ్రామాల్లో రైతులకు పొలం బాటలు వేయించడంతో పాటు వారికి కావలసిన నీటి గుంటలు తవ్విస్తున్నాం. వాటితో రైతులు పంటలకు డ్రిప్పు ద్వారా నీటిని సరఫరా చేసుకుంటున్నారు. దిలాల్పూర్‌లో గ్రామంలో 50 వరకు ఫామ్‌హౌస్ గుంటలను రైతులు ఏర్పాటు చేసుకున్నారు. మంచి ఫలితాలు వస్తున్నాయి. సన్న, చిన్న కారు రైతులకు ఇవి మంజూరు చేస్తున్నాం. తహసీల్దార్ ద్వారా ధృవీకరణ పత్రము తీసుకొస్తే మంజూరు చేస్తున్నాం. అంతేగాకుండా ఎరువుల తయారుపై కూడా దృష్టి పెట్టాం. నడుపు కంపోస్టు ద్వారా రైతులకు ఎరువులు తయారు చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. ఈ పద్ధతి గజ్వేల్ మండలం రంగంపేట గ్రామంలో ఉండగా ప్రస్తుతం షేర్‌పల్లిలో ప్రారంభించామన్నారు.

ఫుట్ బాల్ ఆట అంటే అతనికి ప్రాణం

- ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దిన అజార్
- అవకాశమిస్తే చాలా మందిని తయారు చేస్తా
- ఫుట్ బాల్ శిక్షకుడు అజార్ షరీఫ్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

అతనికి ఫుట్ బాల్ అంటే ప్రాణం. ఆ ఇష్టంతోనే ఎంతోమంది ఫుట్ బాల్ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నాడు. తనకు ఆడే అవకాశం రాకపోయినా అవకాశం ఉన్నవారిని పైస్థాయి తీసుకుపోవాలన్నదే అతని కోరిక. అందుకు తగ్గట్టే ఉచితంగా ఫుట్ బాల్ శిక్షణ ఇస్తూ ఎంతో మంది జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్నారు సిద్దిపేటకు చెందిన ఫుట్ బాల్ శిక్షకుడు అజార్ షరీఫ్.

సిద్దిపేటలో 3 నెలలుగా ఉచిత శిక్షణ

సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో గత మూడు నెలలుగా అధికారుల సహకారంతో అజర్ ఫుట్ బాల్ శిక్షణ ఇస్తున్నాడు. సిద్దిపేటకు చెందిన అజర్ షరీష్ గతంలో అనేక టోర్నీల్లో విజయం వైపు తను శిక్షణ ఇచ్చిన జట్లను తీసుకెళ్లాడు. ఒక శిక్షకుడిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ.. క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపుతూ ప్రతిభా పాటవాలను వెలికితీస్తున్నాడు అజార్ షరీఫ్.

పలువురు ప్రముఖుల ప్రశంసలు..

నిబద్ధత గల ఫుట్ బాల్ శిక్షకుడిగా పేరు ఉన్న అజార్‌ను పలువురు ప్రముఖులు పలు సందర్భాల్లో సన్మానించారు. అతని శిక్షణలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో జట్టు ఎంపికైన సందర్భంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సన్మానించారు. అంతే కాకుండా వివిధ సందర్భాల్లో తాను శిక్షణ ఇచ్చిన క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచినందుకు ప్రముఖులు సన్మానించారు. ఫుట్ బాల్ క్రీడ అంటే తెలియని వారికి కూడా అజార్ స్వయంగా శిక్షణ ఇచ్చి ఎంతోమంది విద్యార్థులను ప్రోత్సహించాడు. అతని శిక్షణలో 70 కి పైగా క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి, 40కి పైగా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించారు.

అవకాశమిస్తే చాలా మందిని తయారు చేస్తా



చాలా ఏళ్ళ నుంచి ఫుట్‌బాల్ క్రీడలో శిక్షణ ఇస్తున్న. ఫుట్ బాల్ క్రీడకు శిక్షణ ఇవ్వడం అంటే నాకెంతో ఇష్టం. ప్రభుత్వ పరంగా ఎదైనా అవకాశమిస్తే ఆసక్తి ఉన్న చాలా మందిని ఫుట్‌బాల్ క్రీడాకారులను తయారు చేస్తా.

ఫుట్‌బాల్ శిక్షకుడు అజార్ షరీఫ్

కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంది

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించండి.
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నవతెలంగాణ-గజ్వేల్





కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టినట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, డైరీ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డికి మద్దతుగా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన పరంగా ప్రజలను మరోపక్క కార్యకర్తలను, నాయకుల సంక్షేమం కోసం ఆలోచన చేస్తున్నారని వారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం 8,500 ఓట్లు ఉన్నాయని పట్టభద్రులందరికి ఎన్నికల లోపు ఒక్కొక్కరికి మూడుసార్లు ఫోన్ చేసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేసేలా కార్యకర్తలు పని చేయాలని వారు సూచించారు. డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి నాయకత్వంలో భారీ మెజార్టీ తీసుకురావాలని తాము ఇన్చార్జిగా ఉండటం వల్ల మరింత అభివృద్ధిని గజ్వేల్ నోచుకుంటుందని వారు చెప్పారు. విద్యాపరంగా అనేకమందికి అవకాశాలు ఇచ్చిన వ్యక్తిగా నరేందర్ రెడ్డికి పేరు ఉందని వారు గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో కార్యకర్తల మధ్య కొంత అసంతృప్తి ఉన్నా ముందుకు వెళ్లాలని వారు సూచించారు. కేసీఆర్ హయంలో దోపిడి తప్ప అభివృద్ధి జరగలేదని కాలేశ్వరం కూలీ ఈశ్వరంగా మారిందని వారు విమర్శించారు. అభివృద్ధి అంటే రేవంత్ రెడ్డితోనే సాధ్యమని వారు చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న నామినేటెడ్ పదవులు నర్సారెడ్డి చెప్పిన కార్యకర్తలకు దక్కే విధంగా సీఎం దృష్టికి తీసుకుపోతామని వారు హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో . గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మెదక్ పార్లమెంటు ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్, డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాయకులు ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యుఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్

- సందర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



యుఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఏ, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, యుఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎడ్యుకేషన్ హబ్ పేరుతో వేల కోట్ల రూపాయలను కజేసిందిన్నారు. హబ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కనీసం మెయింటెనెన్స్ కూడా లేదన్నారు. ఆడిటోరియంలో చెత్తాచెదలు నిండిపోయి దాన్ని పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. బయట నుంచి వ్యక్తులు వచ్చి క్యాంపు కోసం అన్నిరకాలుగా ఉపయోగించుకుంటున్నారన్నారు. కనీసం ఇక్కడ వాచ్మెన్ కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. దీనికి కారణం ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని నర్సారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ల తర్వాత హబ్ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రాష్ట్ర కమిటీ సభ్యుడు నాచారం శేఖర్, నరేష్, ప్రవీణ్, స్వామి, పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్, మైక్ సెట్‌ను బహుకరించిన ఎన్ఆర్ఐ దంపతులు

నవతెలంగాణ-చేర్యాల

మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన పాఠశాల శాశ్వత నిధి దాత ఎన్ఆర్ఐ దంపతులు పెడుతల ప్రతాప్ రెడ్డి, బాలమణి రెడ్డి బుధవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. పాఠశాల తరగతి గదులకు మరమ్మతులు చేయించి ఆకర్షణీయమైన రంగు లను వేయించారు. కోతుల బెడదతో ఇబ్బంది పడుతున్న విద్యార్థుల రక్షణ కోసం ఇనుప గ్రిల్స్‌తో తరగతి గదులకుని ఏర్పాటు చేయించారు. అలాగే టాయిలెట్, డ్రింకింగ్ సిస్టమ్‌కు మరమత్తులు చేయించారు. పాఠశాలకు విలువైన ప్రింటర్, మైక్ సెట్‌ను బహుకరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. అనిత ఉపాధ్యాయులు ఎం. సరూప రాణి, టి.అనిత, ఎం. శ్రీనివాస్ రెడ్డి, పి.అంజయ్య, వి.శశిధర్ ఎన్ఆర్ఐ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 20 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

విద్యార్థులకు మంచి భోజనం అందించాలి

- గుర్రాల గొంది గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ మను చౌదరి అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాల గొంది తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ హాల్‌లను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు త్రాగునీరుకు ఆర్వో ప్లాంట్ కావాలని ఉపాధ్యాయులు అడిగారు. పాఠశాలలో ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కలెక్టర్ వెంట ఇంచార్జి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎండి. హమీద్ ఉన్నారు.

180 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు

- డాక్టర్ భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

మండల పరి ధిలోని రామక్కపేటలో బుధవారం లోహిత్ సాయి హాస్పిటల్ వారిచే నిర్వహించిన వైద్య శిబిరంలో 180 మంది రోగులకు ఈసీజీ,టుడీ ఈకో వంటి పలు పరీక్షల తో పాటు ఉచితంగా మందుల్ని అందించడం జరిగిందని చైర్మన్ డాక్టర్ అమిశెట్టి భాస్కర్ తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్లు సతీష్ కడిసే,శిరీష,మణి ప్రసన్న, శివ, మేనేజర్‌లు తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్ పలువురు పాల్గొన్నారు.

ముత్తయ్య మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నరసయ్య



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని సిరసనగండ్ల గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు దెబ్బేట ముత్తయ్య మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి అమ్ములు బాల నరసయ్య అన్నారు. అనారోగ్యంతో మంగళవారం రాత్రి ముత్తయ్య మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మండల కార్యదర్శి ఆయన భౌతిక సాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల నరసయ్య మాట్లాడుతూ సిఐటియు, సిపిఎం నాయకులు ముత్తయ్య మరణం సిఐటియుకు తీరని లోటని ఎర్రజెండా అంటే నమ్మకంతో ఉండే వ్యక్తి అన్నారు. ఇలాంటి వ్యక్తి లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, నాయకులు పశువుల యాదగిరి, సిఐటియు జిపి నాయకులు జాలిగామా ప్రభాకర్, పల్లె శ్రీనివాస్, నవీన్,తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్, తన సొంత ఖర్చులతో 380 పరీక్ష ప్యాడ్‌లను. విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-గజ్వేల్

హర్యానా రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ మహిళ కబడ్డీ పోటీలలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నుంచి పాల్గొని ఉత్తమమైన ప్రతిభను కనబర్చిన కబడ్డీ క్రీడాకారిని రాణిని ఘనంగా సన్మానించారు. గజ్వేల్‌లోని క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షేక్ హైదర పటేల్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ శివ, ఐదవ వార్డు కౌన్సిలర్ శ్యామల మల్లేశం, సిద్దిపేట జిల్లా కబడ్డీ జాయింట్ సెక్రెటరీ మహేష్ తదితరులున్నారు.

గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని లఘు క్రీడ మైదానంలో నెహ్రూ యువ కేంద్ర సహకారంతో వాలీబాల్ యూత్ అసోసియేషన్ ముర్షద్ గడ్డ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి వాలీబాల్, ఫుట్బాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులను పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి సౌందర్య అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గుండి దాసు, ఉపాధ్యక్షులు గుండి నాగేందర్, ప్రధాన కార్యదర్శి గుండిప్రవీణ్, ఫుట్బాల్ కార్యదర్శి అక్బర్ నవాబ్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, బాబు, లక్ష్మణ్, లతీఫ్, దేవరాజ్, హరి, బ్రహ్మం, కనుకయ్య వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రాథమిక పాఠశాల మోతేలో స్వయం పాలన దినోత్సవం విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో డీఈవోగా లక్ష్మణచారి, ప్రధనోపాధ్యాయులుగా దుద్దెడ వర్షిత, ఉపాధ్యాయులుగా కమతం లాస్య, నిత్యశ్రీ శ్రీరామ్ అక్షిత, ఐతం లాస్య అక్షిత మేహత్ ప్రణతి ఉపాధ్యాయునిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వృత్తిని చేపట్టి వారి అనుభవాలను వ్యక్తపరిచారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండిత్, ఉపాధ్యాయులు అబ్రహం హరికృష్ణ మల్లేశం సత్యనారాయణ రెడ్డిలు తగిన సూచనలు సలహాలు అందించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్దార్ రవీంద్ర సింగ్‌ను గెలిపించండి



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుడు సర్దార్ రవీంద్ర సింగ్‌కి ఓటు వేసి గెలిపించాలని శాతవాహన జేఏసీ చైర్మన్ వ్యవస్థాపకులు చెన్నమల్ల చైతన్య కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పట్టభద్రుల అభివృద్ధి లక్ష్యంగా ఒక రూపాయి తోటే ఐదు లక్షల జీవిత ప్రమాద బీమా కల్పిస్తానని మాట ఇచ్చాడని, మేయర్‌గా ఉన్నప్పుడు కరీంనగర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దారని, ఒక రూపాయికి అంత్యక్రియలు, ఒక రూపాయికే ఇంటింటికి నల్ల, మధ్యాహ్నం భోజన పథకం ఇలా ఎన్నో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పేదోళ్ల పక్షాన నిలబడ్డ రవీందర్ సింగ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆకినపల్లి నరేష్, బండ అశోక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వ్యతిరేకం-కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

- సీపీఐ'(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్ పేద ప్రజలకు వ్యతిరేకంగాను, కార్పొరేట్లకు అనుకూలంగాను ప్రవేశపెట్టారని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అన్నారు. బుధవారం సీపీఐ'(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట కొత్త బస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పైన భారాలు వేసి కార్పోరేట్ శక్తులకు, పెట్టుబడు దారులకు రాయితీలు ఇచ్చి, ప్రజలపై మోయలేని భారాలు మోపారని ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు మేలు కల్పించే ఈ బడ్జెట్‌ను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకొని ప్రజానుకూల బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మోడీ రైతాంగానికి సంబంధించిన బడ్జెట్ అంటూనే కేటాయింపుల్లో రైతాంగానికి కోత పెట్టారని, వ్యవసాయానికి తగిన విధంగా నిధులు చెల్లించకుండా మాయ మాటలు చెప్పి, రైతాంగాన్ని మోసం చేయాలని చూడడం సరైనది కాదన్నారు. రుణమాఫీకి తగిన విధంగా నిధులు కేటాయించలేదని బడ్జెట్ కేటాయించకుండా ఇది రైతాంగ బడ్జెట్ ఎలా అవుతుందని విమర్శించారు. విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం పూర్తిగా కుదేలయ్యే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి నిధులు పెంచకుండా పాత పద్ధతిలోనే బడ్జెట్ లో కేటాయించారని ఇది ఉపాధిని హరించడం తప్ప మరోటి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయలేదని, పైగా కార్మిక సంక్షేమానికి బడ్జెట్లో ఊసేలేదన్నారు. స్కీన్ వర్కర్లను బడ్జెట్లో పట్టిం చు కోలేదని వారికి కనీస గుర్తింపు కూడా లేదని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలన్న డిమాండ్ ను కేంద్రం ఏ మాత్రం పట్టిం చుకో లేదన్నారు. గ్రామీణాభివృద్ధికి విద్య వైద్య రంగా లకు సరైన కేటాయింపులు చేయలేదని విమర్శిం చారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవ రించి ప్రజా అనుకూ ల బడ్జెట్ ను అమలు చేయా లని డిమాండ్ చేశారు. పేదల ప్రజలపై వేసు న్న భారాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజల ను సమీ కరించి రానున్న కాలంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. సీపీఐ'(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందే బోయిన ఎల్ల య్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డు బార్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మా వో, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్ కుమార్, అమ్ముల బాలనరసయ్య, సింగిరెడ్డి నవీన, అత్తిని శారద, కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, ఆముదాల రంజిత్ రెడ్డి, కొండం సంజీవ్, బత్తుల అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్య బంగారు భవిష్యత్తుకు బాట



నవతెలంగాణ-నంగునూరు: పాలిటెక్నిక్ విద్య ద్వారా బంగారు భవిష్యత్తుకు బాట లాంటిదని రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ గోవర్ధన్ అన్నారు, బుధవారం జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్‌లో ప్రవేశం, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్‌తో కలసి ప్రవేశ వివరాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవర్ధన్ మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో వుండే విద్యా పాలిటెక్నిక్ అని అదేవిధంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా త్వరితగతిన సాధించవచ్చన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్ష లలో మంచి ఫలితాలు సాధించి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంక్ తెచ్చుకోవాలని సూచించారు. పరిశ్రమలు డిప్లొమా పాసైన వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ డిప్లొమాలో కంప్యూటర్, ఆర్టిఫిషియల్,ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్,సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఇంజనీరింగ్ మొదలగు వంటి 24 శాఖలలో ప్రవేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్. శ్రీనివాస్, వైదేహి,పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం .. పంట పొలాలకు నీరు కష్టం

- బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీళ్లు ఫుల్ కాంగ్రెస్ ప్రభుత్వంలో నీళ్లు నిల్లు
- బంజేరుపల్లి గ్రామంలో రైతులు కాలువలో నిరసన
- ఆర్-9 కాల్వకు నీరు విడుదల చేయాలని రైతులు ఆవేదన



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

అధికారుల నిర్లక్ష్యంతో పంట పొలాలకు నీరు అందడం లేదని బుధవారం నారాయణరావుపేట మండల పరిధిలోని బంజేరుపల్లి గ్రామంలో రైతులు కాలువలో కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగనాయక సాగర్ ద్వారా నారాయణపేట మండల పరిధిలోని అన్ని గ్రామాలకు నీరు అందుతుందని కానీ బంజేరుపల్లి ఆర్-9 కాల్వకు నీటిని అధికారులు విడుదల చేయడం లేదన్నారు. దీని ద్వారా పంటలు నీరు అందక ఎండిపోయే స్థితికి వచ్చాయని అన్నారు. ఆర్-7, ఆర్- 8 కాలువలు దగ్గర గేట్లు విరిగిపోయి ఉన్నాయని వాటిని అధికారులు మరమ్మతులు చేపట్టి ఆర్ 9 కాల్వలకు నీటిని విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా పంటలకు నీటిని విడుదల చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పంటలకు నీటిని అందకుండా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందు, కొండల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లేశం, నరసయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు

జిల్లా జైలులో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్ పర్సన్ సాయి రమాదేవి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా జైలులో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి ఖైదీల వంట గది, స్టోర్ రూమ్, టాయిలెట్స్ పరిశీలించడం జరిగింది. ఖైదీలకు కల్పిస్తున్న భోజన వసతుల గురించి జిల్లా జైలు సూపరింటెండెంట్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ న్యాయపరమైన సలహాలు సూచనల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని తెలిపారు. అలాగే ఖైదీలు సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. అందరికి అడ్వకేట్స్ ఉండాలని తెలిపారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సేల్స్ వారానికి నాలుగు సార్లు జైలుని సందర్శిస్తారని, అడ్వకేట్స్ లేనివారికి లీగల్ ఎయిడ్ కౌన్సేల్స్ న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. పోలీస్ వారు అరెస్ట్ చేసే సమయంలో ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని అడగవచ్చు అని తెలిపారు. పోలీస్ వారు అరెస్ట్ చేసే సమయంలో తప్పనిసరిగా మెడికల్ టెస్ట్ చేయించాలని తెలిపారు. జైలు సూపరింటెండెంట్ వికాస్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీలో నంగునూరు విద్యార్థుల హవా



నవతెలంగాణ-నంగునూరు

దేశ్ పాండే ఫౌండేషన్(కాకతీయ శాండ్ బాక్స్) ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి 'స్పెల్ బీ' పోటీల్లో నంగు నూరు విద్యార్థులు వరుసగా రెండో సారి బహుమతులు గెలుచుకున్నారు. నిజామాబాద్‌లో మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి స్పెల్ బీ -2025 పోటీల్లో నంగునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి వై.భార్గవ్ మొదటి స్థానం, 7వ తరగతి విద్యార్థి పి.హస్రిత మూడవ స్థానంలో నిలిచారు. 25 నిమిషాలలో 50 పదాలకు 47 స్పెలింగ్‌లను తప్పుల్లేకుండా రాసి బహుమతి గెలుచుకున్నారు. ఈ స్పెల్ బీ పోటీలకు రాష్ట్రంలోని 40 పాఠశాలల నుండి 3,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో జూనియర్, సీనియర్ స్థాయిలలో 30 మంది విద్యార్థులు ఫైనల్‌కు చేరుకున్నారు. జూనియర్, సీనియర్‌ల నుంచి 10 మంది చొప్పున కన్సోలేషన్ బహుమ తులకు ఎంపిక య్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా నిజామాబాద్ జిల్లా డీఈవో అశోక్ కుమార్ హాజరై అవార్డులతో పాటు ధ్రువ పత్రాలను ప్రధానం చేశారు. తమ విద్యార్థులు విజేతలుగా నిలవడంపై జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ఉపాధ్యాయుని సాయిశ్వేత కృషిని అభినందించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ముత్యా ల ప్రవీణ్, డివిజన్ హెడ్ మధు, క్లస్టర్ హెడ్ సంతోష్, ట్రైనర్ శ్రావణి, సాయి కిరణ్ పాల్గొన్నారు.

10 ఏళ్ల మురికి కాలువ కల నెరవేరిన వేళ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలోని వడ్డెర కాలనీలో గత పది సంవత్సరాలుగా మురికి కాలువ లేక అనేక ఇక్కట్లు పడుతున్నారు..దీనిపై స్పందించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాంద్రాల దాము, సీనియర్ నాయకులు కుంచం కనకయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా మురికి కాలువను మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు మాట్లాడుతూ.. మేము మురికి కాలువ కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డామని, చివరికి పొన్నం ప్రభాకర్ కాలువను మంజూరు చేయించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కాలువ లేకముందు ఎక్కడి నీళ్లు అక్కడే చేరి దోమలు ఇబ్బంది పెట్టేవని, మురికి నీళ్ల వల్ల జ్వరాలతో చాలా బాధపడ్డామన్నారు. మా ఏళ్ల కల ఈ మురికి కాలువ నిర్మాణం ద్వారా నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.. అంతేకాకుండా తమ కాలనీలో కొన్ని కరెంటు సమస్యలు కూడా ఉన్నాయని వాటిని కూడా త్వరలోనే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

గల్లీకి సీసీ రోడ్డు వేస్తేనే ఓట్లు వేస్తాం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మా వాడకు సిసి రోడ్డు పోయరారా మేము చాలా ఇబ్బంది పడుతున్నాం మేము ఓట్లు వేస్తే గెలవలేదా అని మండల కేంద్రంలోని గొల్ల బాలయ్య గల్లి మహిళలు ఆందోళన దిగారు. ఎన్నికలు రాగానే ఓట్ల కోసం వచ్చే నాయకులకు తమ గల్లీ కనపడడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి, సిసి రోడ్డు నిర్మించాలన్నారు. లేనిపక్షంలో ఎన్నికల్లో ఓట్లు వేయమని చెప్పారు. అధికారులు ప్రజా ప్రతినిధులు మారినప్పటికీ కూడా తమ గ్రామానికి మంజూరైన సీసీ రోడ్డు పనులను తమ గల్లీలో పోయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు తెలిపిన మంజూరి రాగానే గల్లీలో సిసి రోడ్ పోస్తామని చెప్పారు కానీ మంజూరైనా కానీ ఇక్కడ పోయకపోవడం ధారుణమని మహిళలు ఆందోళన చెందారు. తమ గల్లీకి సిసి రోడ్ వేయాలని డిమాండ్ చేశారు. గల్లీలో నడవాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. వర్షం పడితే ఇక్కడ నడవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గల్లీలో 20 సంవత్సరాల నుండి సీస్ రోడ్డు లేదన్నారు. అధికారులకు ప్రజాప్రతినిలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఇక చేస్తాం అగ చేస్తామని చేతులు దులిపేసుకుంటున్నారన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్న విద్యార్థులు



నవతెలంగాణ-గజ్వేల్

బంగ్లా వేంకటాపూర్‌లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గౌరవ ప్రదమైనదని, క్రమశిక్షణతో కూడినదని, ఉపాధ్యాయుల ద్వారానే సమున్నత సమాజం నిర్మాణం అవుతుందని తమ అనుభవం ద్వారా తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఆనందోత్సవాలతో ఈ కార్యక్రమం నిర్వయించుకున్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో హెడ్మాస్టర్‌గా జశ్వంత్, డీఈవోగా మౌనిక, ఎంఈఓ గా మమత, డిప్యూటీ డీఈవోగా ఆనంద్, ఉపాధ్యాయులుగా రామ్ చరణ్, కార్తీక్, మనోజ్, లక్ష్మీ గణపతి, అభిలాష్, అభిషేక్, భవాని, వైష్ణవి వ్యవహరించారు.

లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించాలి

నవతెలంగాణ-సిద్దిపేట: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులు ఈ నెలాఖరు వరకు లైఫ్ సర్టిఫికెట్లను సంబంధిత ట్రెజరీ కార్యాలయంలో సమర్పించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మీ-సేవా కేంద్రాలలో గాని, పోస్టల్ డిజిటల్ పేమెంట్ ద్వారాగాని, లేదా మ్యాన్యువల్‌గా గాని సమర్పించాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ఘనంగా శివాజి జయంతి వేడుకలు







నవతెలంగాణ-నంగునూరు

ఛత్రపతి శివాజీ మహరాజ్ 395వ జయంతి సందర్భంగా బుధవారం నంగునూరు మండల కేంద్రంలో శివాజీ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.శివాజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోకి అక్రమంగా చొరబడి మన దేశం పై దండ యాత్ర చేసిన మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించారని తెలిపారు. అఖండ భారతావనిని కాపాడిన ధీరుడు శివాజీ మహారాజు అని, హిందూ ధర్మానికి,సాంస్కృతికి వన్నె తెచ్చిన వీరుడన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు మోకు ఉదయ్ కుమార్ రెడ్డి, రేబర్తి వంగపల్లి గ్రామాల మాజీ ఎంపీటీసీ కూరేళ్ల రాజు గౌడ్, బీజేవైఎం నాయకులు సోగాల మనోజ్ కుమార్, బాలకృష్ణ, ప్రశాంత్, రాజు, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల ఆరేకుల సంక్షేమ సంఘం, హిందూ వాహిని అధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పాపన్నపల్లి,గూడెం గ్రామాల్లో ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపై భారీఎత్తున ర్యాలీ నిర్వహించి, శివాజి విగ్రహనికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఆరేకుల సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు ఇంగాల నాగమల్లేశం, హిందూ వాహిని జిల్లా విధి ప్రముఖ్ దోనె అశోక్, సంక్షేమ సంఘం నాయకులు దోనే రామారావు,గుభిరె మల్లేశం,గుజ్జుల రామారావు, కుసుంబ సంపత్ రావు, తిప్పారం శ్రీనివాస్ ,దోనే శ్యామ్ రావు,దొడ్ల ప్రశాంత్, తిప్పారపు మహేష్,మండలంలోని అయా గ్రామాల ఆరచ క్షత్రియ సంఘం నాయకులు పాల్గొన్నారు.కాగా, మండల పరిధిలోని గుండారం గ్రామంలో నూతన శివాజీ విగ్రహ ఏర్పాటుకు యువత శంకుస్థాపన చేశారు.

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, తాజా మాజీ కౌన్సిలర్ శ్యామల మల్లేశం, బిజెపి సీనియర్ నాయకుడు జశ్వంత్ రెడ్డి, మనోహర్ యాదవ్, నందు పంతులు మాట్లాడుతూ, ముట్రాజ్ పల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహ దాత వేమూరి ఆంజనేయులు గౌడ్ కు, విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైందవ , భజరంగ్‌దళ్, విహెచ్‌పి సభ్యులు, గజ్వేల్ ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ నాగమున్నయ్య, బుక్క రమేష్, నాయిని సందీప్, మర్కంటి ఏగొండ, కాశమైన సందీప్, ము ట్రాజ్ పల్లి యువకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ లో..

మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన పల్లెపహాడ్ లో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో గ్రామ ఎంట్రన్స్ వద్ద భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జై శివాజీ అంటూ నినాదాలు చేశారు.

డిబిఎఫ్ ఆధ్వర్యంలో..

శివాజీ అనుసరించే విధానం శత్రువులకు అంతుబట్టని విధంగా చేసిన బహుజన చక్రవర్తి శివాజీ 395 వ జయంతిని బుధవారం గజ్వేల్ లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అద్వర్యంలో ఘనంగా నిర్వహించి అయన విరోచిత పోరాటాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నియోజకవర్గ నాయకులు మాసన్ పల్లి మైసయ్య,కనుకరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను చేర్యాల పట్టణ కేంద్రంలో బుధవారం ఛత్రపతి శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ నుంచి ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు డీజే సౌండ్‌తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రిఫ్లెక్షన్ చానల్ సీఈవో దేశపతి అమోఘ్, ప్రముఖ యాంకర్ దేవికా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివాజీ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాలను తనిఖీ చేసిన ఆనంద్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

మీ సేవ కేంద్రాల్లో చేపడుతున్న వివిధ సర్వీసుల నమోదు వివరాలను పరిశీలించడానికి జిల్లా మేనేజర్ కమటం ఆనంద్ కుమార్ బుధవారం సిద్దిపేట పట్టణంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిద్ధిపేట పట్టణములోని పలు మీసేవ కేంద్రాలను తనిఖీ చేసి నిర్వహకులకు తగిన సూచనలు చేశారు. మీసేవా సర్వీసులకు నిర్ణీత రుసుము చెల్లించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ ప్రక్రియలో మీసేవ నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు. అధిక రుసుము వసూలుకు పాల్పడితే జిల్లా కార్యాలయములో లేదా 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీనర్జీ క్రాఫ్ బెస్ట్ అవార్డు అందుకున్న గోలి సంతోష్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి చెందిన వెంకటేశ్వర ఫర్టిలైజర్ అధినేత ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మంగళవారం హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సీనర్జీ క్రాప్ కంపెనీ వారు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ టెలివిజన్ యాంకర్ ఉదయభాను చేతుల మీదుగా సీనర్జీ క్రాప్ కంపెనీ వారి బెస్ట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ, రైతులు బాగుంటే దేశం బాగుంటుందని, వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ ద్వారా రైతులకు సినర్జీ కంపెనీ వారి ఉత్పత్తులు అందించడం జరుగుతుందన్నారు. లాభాపేక్ష లేకుండా రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అందులో భాగంగా సినర్జీ కంపెనీ వారు ఉమ్మడి మెదక్ జిల్లాలో బెస్ట్ సేల్ అవార్డు అందజేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రతీ ఇంటికి మంచినీరు అందిస్తాం

నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో నీటి ఎద్దడిపై 'ఆరు నెలలుగా మంచినీళ్ల బంద్' అనే శీర్షికన నవతెలంగాణ పత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గ్రామ ప్రత్యేక అధికారిణి మండల తహసిల్దార్ ఆశాజ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ అగంత కుమార్, మండల పంచాయతీ అధికారి అండాలమ్మ ,పంచాయతీ కార్యదర్శి శివకుమారి లు కాలనీని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. కొన్ని ఇండ్లకు భాగీరథ నీరు రావడం లేదనేది వాస్తవమే కానీ మొత్తం ఎస్సీ కాలనీకి నీరు రావటం లేదు అనేది అవాస్తవమన్నారు. ఈ కాలనీ వాసులకు ఎవరో ప్రలోభాలకు గురిచేసి తప్పుడు సమాచారం ఇచ్చారని, ఉన్న సమస్యలు త్వరలో పూర్తిచేసి ప్రతి ఒక్క ఇంటికి మంచినీరు అందిస్తామన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మాణంతో ఒక గ్రామానికి మేలు, మరో గ్రామానికి చేటు

- అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి





నవతెలంగాణ-నార్సింగి

ఒక గ్రామ ప్రజలను రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడడానికి నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి మరో గ్రామ ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. మండల పరిధిలోని గ్రామం జప్తి శివునూరు జాతీయ రహదారి 44 పై గ్రామంలోకి వచ్చి పోయే వాహనాల కోసం రహదారిపై దారి కోసం కొద్దిగా డివైడర్‌ను నిర్మించకుండా వదిలారు. అక్కడి నుంచి రాకపోకలు సాగించే వాహన దారులు తరుచూ ప్రమాదాలకు గురవుతుందడంతో ఆందోళన చెందిన గ్రామ ప్రజలు అక్కడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రజా ప్రతినిధులను, జాతీయ రహదారి అధికారులను అనేక సార్లు వేడుకున్నారు. చివరగా వారి పోరాటం ఫలించి ఎట్టకేలకు ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగి వాడకంలోకి వచ్చి రోడ్డు ప్రమాదాలు నిలిచి పోయాయి. కానీ, బ్రిడ్జి నుంచి దాదాపు మూడు వందల మీటర్ల దూరంలో శంఖాపూర్, ఖాజాపూర్ గ్రామాలకు వెళ్ళే వారి కోసం రోడ్డు మలుపు ఉండడం, వాహనాలు బ్రిడ్జిపై నుంచి వేగంగా రావడంతో ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. అసలే జాతీయ రహదారి, ఆపై నూతన బ్రిడ్జి, వాహన దారులు స్పీడ్‌గా వెళ్ళడం మలుపు వద్ద రోడ్డు దాటుతున్న వాహనాలను గమనించక పోవడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో శంఖాపూర్ మలుపు వద్ద ప్రమాదాల సంఖ్య బాగా పెరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం అనంతరం శంఖాపూర్ మలుపు వద్ద రోడ్డు డివైడర్ నిర్మించి, ఆయా గ్రామాలకు వెళ్ళే వాహనాల రాకపోకలను ఖచ్చితంగా బ్రిడ్జి క్రింది నుంచి వచ్చేలా మళ్లిస్తే, కాస్త దూరం ప్రయాణించాల్సి వచ్చినా ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. రహదారి పై ప్రయాణించే వాహనాలు వేగంగా రావడం, రాత్రుళ్ళు మలుపు తిరుగుతున్న చిన్న వాహనాలను గమనించక పోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని, సంభందిత అధికారులు వెంటనే స్పందించి మలుపు వద్ద డివైడర్ ఏర్పాటు చేసి, కొద్ది దూరమే నిర్మించిన సర్వీస్ రోడ్డును శంఖాపూర్ కమాన్ వరకు పొడిగించి వాహనాల రాకపోకలను బ్రిడ్జి క్రింది నుంచి సర్వీస్ రోడ్డుపై జరిగేలా చేయాలని పరిసర గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని ఆరెపల్లి గ్రామంలో బుధవారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని బైక్ ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కుసుంబ రాజు మాట్లాడుతూ భారత దేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, మరాఠా వీరుడిగా పేరుగాంచిన హిందూ ధర్మానికి వన్నె తెచ్చింది ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిందె రాజు, పకిడె వినయ్, లాసని రాజు, బూర్గుల రమేష్, గొండ మోహన్‌రావు, దోనె రాములు, అమ్మరగొండ నరసింగారావు, సతీష్, తిప్పారపు సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ లో బుదవారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బజరంగ్ దళ్ హైందవ సోదరుల ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక రామాలయం నుండి శివాజీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అందరికీ చత్రపతి శివాజీ జయంతి శుభాకాంక్షలు భారతదేశ ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని, అఖండ భారత సామ్రాజ్యమే లక్ష్యంగా మొగల్ చక్రవర్తులను ఎదిరించి పోరాడిన యోధులు చత్రపతి శివాజీ శౌర్యానికి ప్రతిరూపమని శివాజీ యువతకు స్ఫూర్తి అని అన్నారు. కాంగ్రెస్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు నాయకులు బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, హైందవ సోదరులు, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తొగుట

చత్రపతి శివాజీ మహారాజ్ హైందవ జాతి రక్షణకై కత్తిపట్టిన ధీరుడు అని మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్ అన్నారు. చందా పూర్, కాన్గల్ గ్రామాల లో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన 395 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హైందవ జాతి రక్షణకై కత్తిపట్టిన శంకరుడు, పరాయిపాలకులకు యమకింకరుడన్నారు. దేశ రక్షణే ధ్యేయంగా,ధర్మ రక్షణే ధ్యానంగా పని చేశారన్నారు. ఈ కార్య క్రమంలో, శ్రీనివాస్, ఎల్లం, రాజగౌడ్, మల్లయ్య ,పవన్, శివాజీ సేన కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయం నుండి బైకు ర్యాలీ ప్రధాన వీధుల గుండా చత్రపతి జిందాబాద్ అంటూ నినాదాలతో తిరిగారు. అనంతరం బస్టాండ్ చౌరస్తా ఆవరణలో చత్రపతి శివాజీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందూస్థాపనకు ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని హిందువులంతా ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదండ శేఖర్ గౌడ్ చందు నవీన్‌తో పాటు మరికొంతమంది ఉన్నారు.

స్కూల్ విద్యార్థులకు రాణి బ్రేక్ కంపెనీ చేయూత

రూ. 1.20 లక్షల స్కూల్ డెస్క్ అందజేత.
కంపెనీ ప్లాంట్ హెడ్ శ్రీ రాజేందర్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

స్కూల్ విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు తోచిన సహాయాన్ని చేయాలని రానిబ్రేట్ లైనింగ్ కంపెనీ ప్లాంట్ హెడ్ రాజేందర్ అన్నారు బుధవారం గజ్వేల్ ప్రైమరీ స్కూల్ (ఎంపీ జిపిఎస్) కంపెనీ వారి ఆధ్వర్యంలో స్కూల్ డెస్కలు అందజేశారు.ఈ కార్యక్రమనికి మండల ఎంఈఓ కృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ ప్రేజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో సుమారు రూ.1.20 లక్షల విలువగల 20 స్కూల్ డెస్క్ లను అందించారన్నారు. రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ వారి సేవలు ఎంతో అభినందనీయమని తెలియజేసారు. ఈ కార్యక్రమాల ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించినట్లయితే పిల్లలు తమ చదువుల పట్ల ఎంతో శ్రద్ధతో చదివి, ఉన్నత శిఖరాలను అందుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్లాంట్ హెడ్ శ్రీ రాజేందర్ గారు మాట్లాడుతూ పిల్లలందరూ, పాఠశాలలో సరైనా వసతులు కల్పించినట్లయితే విద్యార్థులకు చదువులపై మరింత శ్రద్ధతో చదువుకొంటారన్నారు. జీవితంలో ఉన్నతులుగా ఎదగడానికి దోహదపడునని ఆకాంక్షించారు. అలాగే ముందు ముందు కంపెనీ తరుపున మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతామన్నారు. పిల్లలకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఎదుగుదల ఉన్నట్లయితే జీవితంలో మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ శ్రీ వీర్ భద్రయ్య,ప్రొడక్షన్ సీనియర్ మేనేజర్ పి శ్రీనివాస్, హెచ్. ఆర్ డిప్యూటీ మేనేజర్ కె సురేందర్ రెడ్డి, సిబ్బంది కె శ్రీనివాస్, పి వి ఆర్ఎస్ శాస్త్రి ఏ శ్రీనివాస్, అభిలాష్, నాగరాజు పాఠశాల ప్రధానోపాద్యురాలు కాంతామణి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ విస్తృత సాయి సమావేశంలో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత సమావేశంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ డివిజన్ వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు విచ్చలవిడిగా ఉన్నాయని పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడన్నారు. గజ్వేల్ ప్రాంతంలో ఉన్న విద్య రంగ సమస్య పరిష్కరించాలని కోరారు.

నూతన కమిటి నియామకం

ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా సిద్దాల వంశీ, కోనేరు ప్రవీణ్ డివిజన్ ఉపాధ్యక్షులుగా, అభికృష్ణ, అరుణ్ కుమార్, అంజలి, సహకార్యదర్శులుగా, రాజశేఖర్, జగ్గారి భాను ప్రసాద్ , జ్యోతి, నూతన కమిటీని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రంజిత్ రెడ్డి నూతన కమిటీ ప్రకటించడం జరిగింది. గజ్వేల్ విద్యారంగ సమస్యల పైన నూతన కమిటీ పని చేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, డివిజన్ నాయకులు ప్రవీణ్, లోకేష, వికాస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలలో బస్వాపూర్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కాకతీయ సాండ్‌బాక్స్ దేశ్‌పాండే ఫౌండేషన్ నిజామాబాద్‌లో నిర్వహించే స్పెల్‌బీ పోటీలలో బుధవారం అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎంఈవో రాళ్ళబండి పద్మయ్య మాట్లాడుతూ 25 నిమిషాలలో 50 పదాలకు 47 స్పెల్లింగ్‌లను తప్పులేకుండా రాసిన 6వ తరగతి విద్యార్థులు రెండవస్థానంలో కె.హిమబిందు, మూడవస్థానంలో జయచంద్ర, రెండవస్థానంలో రిషిత బహుమతులను గెలుపొందారు. పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులు ఫైనల్‌కు చేరుకున్నారన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా డీఈవో అశోక్‌కుమార్, ఫౌండేషన్ ప్రతినిధులు ముత్యాల ప్రవీణ్, మధు, క్లస్టర్ బాధ్యులు సంతోష్, ట్రైనర్ శ్రావణి, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.